చికెన్ ధరలు

లైవ్	135
డ్రెస్	200
స్కిన్‌లెస్	230
గుడ్డు డజన్	68
ఉష్ణోగ్రత	
గరిష్ఠం	34.0
కనిష్ఠం	23.4

సీహెచ్‌సీలో రోగులపట్ల వైద్యుల నిర్లక్ష్యం తగదు



● మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

7

వన మహోత్సవానికి సిద్ధం!



వానాకాలం ఆరంభమైంది. ఓ మోస్తరుతో పాటు చిరుజల్లులతో కూడిన వానలు కురుస్తున్నాయి. దీంతో వన మహోత్సవం కార్యక్రమం కింద మొక్కలునాటే కార్యక్రమానికి జిల్లాయంత్రాంగం శ్రీకారం చుట్టింది. అటవీ శాతాన్ని పెంచాలన్న ధృడ సంకల్పంతో ప్రభుత్వం ముందుకుకెళ్తోంది. జిల్లాకు నిర్దేశించిన మేరకు పకడ్బందీగా మొక్కలు నాటాలని ఇటీవల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు జారీచేశారు. జిల్లాలోని శాఖలవారీగా మొక్కలు నాటే లక్ష్యాలను నిర్దేశించారు. దీంతో అన్ని శాఖలు కూడా మొక్కలు నాటేందుకు సన్నద్ధమవుతున్నాయి.

- (ఆంధ్రజ్యోతి-నల్లగొండ)

» నర్సరీల్లో 68లక్షలకు పైగా మొక్కలు

» వర్షాల ఆలస్యంతో కొంత నెమ్మదిగా

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ ఏడాది వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా 68,70,800 మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకున్నారు. జిల్లాలోని అన్ని మండలాలు, పట్టణాలు, గ్రామాల్లో జిల్లా కేంద్రంలో ఈసారి పెద్దఎత్తున మొక్కలు నాటాలని అధికార యంత్రాంగం భావిస్తుంది. ఇందుకుగాను జిల్లాలో 844 నర్సరీల ద్వారా మొక్కలను పెంచారు. గ్రామాల్లో వననర్సరీలో పెరిగిన మొక్కలను ఆయా గ్రామాల్లోనే నాటేలా ఏర్పాట్లు చేస్తుండగా పట్టణ ప్రాంతాల్లోని నర్సరీలల్లో పెంచిన మొక్కలు పట్టణాలు, మునిసిపాలిటీలలో నాటనున్నారు. పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా 39,51,700మొక్కలు, వ్యవసాయశాఖ ద్వారా 7.66లక్షల మొక్కలు, ఉద్యానశాఖ ద్వారా 6.38లక్షల మొక్కలు జిల్లాలోని మునిసిపాలిటీల ద్వారా 8.20 లక్షల మొక్కలు నాటేందుకు శాఖల వారీగా లక్ష్యాలను విధించారు.

అడవుల శాతాన్ని పెంచేందుకు..

గత ప్రభుత్వ హయాంలో తెలంగాణకు హరితాహారం కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా అడవుల శాతం పెంచేందుకు ప్రతి ఏటా హరితహారం కార్యక్రమాన్ని వర్షకాలంలో నిర్వహించే వారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వన మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లాలో అటవీశాతం పెంచడంతో ఉపయోగం ఉంటుందన్న భావనతో ఈ కార్యక్రమం చేపడుతున్నారు. అయితే జిల్లాను పరిశీలిస్తే కేవలం నాగార్జునసాగర్, దేవరకొండ నియోజకవర్గంలోని నలమల్ల అటవీ ప్రాంతం మాత్రమే దట్టమైన అడవులతో ఉన్నాయి. అయితే ప్రతి ఏటా మొక్కలు నాటుతున్నప్పటికీ వాటిని సంరక్షణ చేపట్టకపోవడంతో అటవీశాతం ఆశించిన స్థాయిలో పెరగడం లేదు. గత ప్రభుత్వ హయాంలో పల్లె ప్రకృతి వనాలను ప్రభుత్వ భూముల్లో పెంచినప్పటికీ వాటి సంరక్షణ బాధ్యత విషయంలో నిర్లక్ష్యం చేయడంతోనే పల్లె ప్రకృతి వనాలు కూడా ఆశించిన స్థాయిలో ఎదుగుపొదుగు లేకుండా పోయాయి. తాజాగా మరోసారి కోట్లాది రూపాయలు వెచ్చించి లక్షలాది మొక్కలను పంపిణీ చేస్తున్న నేపథ్యంలో లక్ష్యం ఏ మేరకు నెరవేరుతుందనేది వేచి చూడాలి.

ప్రతీ ఇంటికి మొక్కల పంపిణీ

ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు మందగించడంతో వర్షాలు కురవడంలేదు. మే నెలాఖరులో ఆడపదడపా కురిసిన వర్షాలు తప్ప జిల్లాలో వర్షాలు పడిన దాఖలాల్లేవు. దీంతో వన మహోత్సవ కార్యక్రమం ఆలస్యమవుతుంది. ఈ జూన్ నెల మొత్తం కూడా వర్షాలు కురిసేలా కనిపించడం లేదు. దీంతో జూలై, ఆగస్టు మాసాల్లోనే వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించే అవకాశాలున్నాయి. వనమహోత్సవంలో భాగంగా ప్రతీ ఇంటికి మొక్కలు పంచనున్నారు. ప్రజలు ఏ మొక్క అడిగితే ఆ మొక్కలే అందజేయాలని భావిస్తున్నారు. గులాబీ, మందార, గన్నేరు, సీతాఫలం, జామ, ఉసిరి, అల్లనేరేడు, మునగ, తులసితోపాటు ఔషధ మొక్కలు పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, స్థలాలు, అటవీ ప్రాంతాలు, రహదారులకు ఇరువైపులా పొలాలు, చెర్వుగట్లు, పరిశ్రమలు, కమ్యూనిటీ సెంటర్లు, ఆస్పత్రులు, అంగన్‌వాడీ కేంద్రాలు మొక్కలు నాటుతారు. వనమహోత్సవ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువజన సంఘాల సహకారం తీసుకోనున్నారు.

మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించాలి : ఎస్పీ



డ్రగ్స్ నివారణపై రూపొందించిన వీడియోను విడుదల చేస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): మాదక ద్రవ్యాల వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని ఎస్పీ శరత్ చంద్రపవార్ అన్నారు. శుక్రవారం నల్లగొండ వీడియో జర్నలిస్టుల ఆధ్వర్యంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా రూపొందించిన ప్రోమోను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీడియో జర్నలిస్టులందరూ డ్రగ్స్‌పై ఒక మంచి వీడియోను తయారుచేసి సమాజ హితంకోసం పాటుపడటం అభినందనీయమన్నారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తే వెంటనే పోలీస్‌శాఖకు సమాచారం ఇవ్వాలన్నారు. వ్యసనాల బారిన యువత పడకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మాదక ద్రవ్యాలను సరఫరా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాల సందర్భంగా రూపొందించిన డ్రగ్స్, గంజాయి ప్రోమోను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో వీడియో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు అల్లి మల్లికార్జున్, వీడియో జర్నలిస్టులు శ్రీనివాస్‌గౌడ్, రవి, రఘు, వెంకన్న, సలీం, ఉపేందర్, జనార్దన్, బాలు, కుశలాచారి, జనార్ధన్, వెంకన్న, రాజు, మధు, శంకర్, రమేష్, ఐబీసీ మధు, వినోద్, హరిపాల్గొన్నారు.

చంద్రబాబును విమర్శించే అర్హత కవితకు లేదు

● టీడీపీ పార్లమెంట్ కన్వీనర్ శేఖర్‌రెడ్డి

నల్లగొండ, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును విమర్శించే అర్హత కవితకు లేదని టీడీపీ నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బనకచర్లపై అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేయకుండా చంద్రబాబుకు గోదావరి నీళ్లను గిఫ్ట్‌గా ఇస్తున్నారంటూ పేర్కొనడం ఎమ్మెల్సీ కవితకు సమజసం కాదన్నారు. ఇలాంటి అసత్యాలను తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు పోయి రాయలసీమను రత్నాల సీమగా మారుస్తామని చెప్పి, ఇప్పుడెలా మరిచిపోయారని ప్రశ్నించారు. కేసీఆర్ అంటే తమకు గౌరవం ఉందని, కానీ తెలుగుదేశం పార్టీని నామరూపాలు లేకుండా చేస్తామంటే ఊరుకునేది లేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా తెలంగాణ ధనిక ప్రాంతంగా ఉండాలని ఎంతో శ్రమపడి తెలంగాణను అభివృద్ధి చేశారన్నారు. శంషాబాద్‌లో ఎయిర్‌పోర్టు, ఐటీ కంపెనీలు, స్పోర్ట్స్ స్టేడియాలు, కళాశాలలు తెచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. చంద్రబాబు నాయుడు జైలుకు పోతే తెలంగాణ ప్రజలతోపాటు ప్రపంచంలోని అన్ని దేశాల్లో రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలు మద్దతుగా నిలిచారని, కవిత జైలుకు పోతే ఏ ఒక్కరూ సంఘీభావం తెలపలేదన్నారు. కవిత బీఆర్ఎస్ పార్టీలో, కుటుంబంలో గందరగోళం సృష్టించి తెలంగాణ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. గోదావరి నదిపై తెలంగాణ ఎన్ని సాగునీటి ప్రాజెక్టులైనా కట్టుకోమని చంద్రబాబు చెప్పారని, మిగిలిన జలాలు, సముద్రంలో కలిసే జలాలు మాత్రమే ఉపయోగించుకుంటామని చెప్పారన్నారు.

చెరువులు, కుంటల్లో ఆక్రమణలకు పాల్పడితే క్రిమినల్ కేసులు

కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్లగొండలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలాత్రిపాఠి

నల్లగొండ (కలెక్టరేట్), జూన్ 27 (ఆంధ్రజ్యోతి): చెరువులు, కుంటల్లో ఆక్రమణలకు పాల్పడితే కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. చెరువులు, కుంటల్లో ఆక్రమణలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. శుక్రవారం ఆమె ఉదయాదిత్య భవన్‌లో ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు, తహసీల్దార్లతో జిల్లా వ్యాప్తంగా చెరువులు, కుంటల ఆక్రమణలపై సమీక్ష నిర్వహించారు. గతంలో జరిగిన ఆక్రమణలను తక్షణమే అరికట్టాలని, కొత్తగా ఎలాంటి ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇకపై జిల్లా వ్యాప్తంగా అన్ని లేఔట్లు, పర్మిషన్లను నీటిపారుదల శాఖ పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాతే ఇవ్వాలని ఆదేశించారు. ఎక్కడైనా చెరువులను ఆక్రమిస్తే వెంటనే పోలీస్ కేసు నమోదు చేయాలన్నారు. నిర్మాణాల అనుమతి విషయంలో తహసీల్దార్లు, ఆర్డీవోలు తప్పనిసరిగా ఇరిగేషన్ శాఖ నుంచి నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్‌ను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. మిర్యాలగూడ డివిజన్‌లో ఇరిగేషన్ చెరువులకు సంబంధించి సర్వేను త్వరితగతిన పూర్తి చేసి, జియో కోఆర్డినేటర్లు తయారుచేసి ఒక మోడల్ డివిజన్‌గా తయారు చేయాలని సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ను ఆదేశించారు. సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి పర్వతీశ్వరరావు,సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ సుజాత పాల్గొన్నార

కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

కనగల్: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మండల కేంద్రమైన కనగల్‌లో ఈ ఏడాది నుంచి ప్రారంభమైన ప్రభుత్వ జూనియర్ కళాశాలను శుక్రవారం కలెక్టర్ సందర్శించారు.

విద్యార్థులతో కాసేపు ముఖాముఖి ముచ్చటించారు. క్లాస్ రూంలో ఇంటర్మీడియట్ సీఈసీ గ్రూపు విద్యార్థులకు అర్థశాస్త్రం పాఠాలను బోధించారు. భవిష్యత్‌ను చక్కగా రూపొందించుకోవాలని వారికి సూచించారు. పోటీ పరీక్షల గురించి అవగాహన కల్పించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సుధారాణి, అధ్యాపకులు కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో డీఐఈఓ దస్రూనాయక్, తహసీల్దార్ బి.పద్మ, ఎంఈవో వి.పద్మ, మాజీ జడ్పీటీపీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, అధ్యాపకులు జలంధర్‌రెడ్డి, కాంతయ్య మాజీ సర్పంచులు గోలి నర్సిరెడ్డి, రాంబాబు, వెంకటేశ్వర్‌రావ్,దిలీప్‌రెడ్డి పాల్గొన్నారు.

గోదాముల నిర్మాణానికి స్థల పరిశీలన

ఐదువేల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ సామర్థ్యంతో రెండు గోదాంల నిర్మాణం కోసం కలెక్టర్ ఇలా త్రిపాఠి కనగల్ సబ్ మార్కెట్ యార్డులో శుక్రవారం స్థల పరిశీలన చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డులో మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం తగు చర్యలు చేపడుతోందన్నారు. రూ.1.20కోట్ల నిధులతో హమాలీ షెడ్, విశ్రాంతి భవనం, డైనింగ్ హాల్, మూత్రశాలలు, కార్యాలయ భవనం తదితర వసతులను మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులకు సూచించారు.

కాగా మాజీ జడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్ మార్కెట్ యార్డులో సరైన వసతులు లేక రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) జె.శ్రీనివాస్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ శాఖ ఏడీ చాయాదేవి, తహసీల్దార్ పద్మ, ఏవో అమరేందర్‌గౌడ్, ఏఎంసీ కార్యదర్శి శ్రీధర్‌రాజు, ఆర్ఐ సునిత, మార్కెట్ కమిటీ సిబ్బంది వంపు ప్రేమయ్య, మామిడాల నర్సింహ, నాయకులు నర్సింగ్ మురళి, గోగు యాదయ్య, వెంకటేశ్వర్‌రావ్ పాల్గొన్నారు.

ధాన్యం ఆరబెట్టేందుకు ఏర్పాట్లు : కలెక్టర్

తిప్పర్తి: రైతుల తడిసిన ధాన్యం ఆరబెట్టేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం తిప్పర్తి మండల కేంద్రంలో నూతనంగా తీసుకొచ్చిన మొబైల్ గ్రైన్ డ్రైయర్ మిషన్‌ను ఆమె పరిశీలించారు. రైతుల ధాన్యాన్ని ఆరబెట్టేందుకు అత్యాధునిక సాంకేతితతో రూపొందించిన మిషన్‌ను తిప్పర్తి మార్కెట్‌లో ఉంచినట్లు తెలిపారు. ఈ యంత్రాన్ని సీజన్‌నుంచి అందుబాటులోకి తేవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ యంత్రం ద్వారా ధాన్యం తేమశాతం 17 కన్నా ఎక్కువగా ఉంటే ధాన్యం తేమ శాతం కూడా తగ్గించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి, పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, మేనేజర్ హరీష్, శ్రీదర రాజు, తిప్పర్తి తహసీల్దార్ కె. పరుశురామ్, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఏఓ సన్నిరాజు, రైతు కిసాన్‌సెల్ నాయకులు ముత్తినేని శ్యాంసుందర్ పాల్గొన్నారు.

మూడు నెలల్లో పూర్తి చేయండి

» రెడ్లకుంట ఎత్తిపోతలను పరిశీలించిన మంత్రి ఉత్తమ్ » అక్టోబరు నాటికి పూర్తి చేయాలని డెడ్‌లైన్



పాలేరు వాగు వద్ద అధికారులతో మాట్లాడుతున్న ఉత్తమ్

కోదాడ రూరల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : అక్టోబరు నాటికి రెడ్లకుంట ఎత్తిపోతల పథకం పనులు పూర్తిచేయాలని మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలోని రెడ్లకుంట గ్రామం వద్ద పాలేరు వాగుపై రూ. 47 కోట్లతో నిర్మిస్తున్న ఎత్తిపోతల పథకం పనుల ను ఆయన పరిశీలించి, మాట్లాడారు. పనులు నత్తనడకన సాగుతుండడం పట్ల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్‌ను ఆయన మందలించారు. ఎత్తిపోతల ఇరిగేషన్ పనులను తాను పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు పర్యవేక్షించ డం లేదన్నారు. ఈ ఎత్తిపోతలతో సుమారు 5వేల ఎకరాల భూమి సాగులోకి వస్తుందన్నారు. రెండు పంటలకు సమృద్ధిగా నీరు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఇరిగేషన్ సీఈ రమేష్‌బాబు, డీ ఈ శివధర్మతేజ, ఈఈ సత్యనారాయణ, ఎస్ఈ సీతారామయ్య, టీపీసీసీ డెలిగేట్ లక్ష్మీనారాయణరెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ వంగవీటి రామారావు, పార్టీ నాయకులు వరప్రసాద్‌రెడ్డి, మాజీ సర్పంచ్ తొండపు సతీష్, సింగిల్ విండో చైర్మన్ నంబూరి సూర్యం, ఈగల కృష్ణయ్య, రెడ్లకుంట మాజీ సర్పంచ్ సాతినేని లీలా అప్పారావుపాల్గొన్నారు.

వెల్లటూరులోనూ..

చింతలపాలెం : ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పను లు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చింతలపాలెం మండలం పాత వెల్లటూరు వద్ద నిర్మాణంలోని ఎంబీసీ ఎత్తిపోతల పనులను కలె క్టర్ తేజస్‌నందలాల్ పవార్‌తో కలిసి ఆయన పరిశీలించారు. పనుల ఆలస్యంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాజెక్టు ఆలస్యంపై సెంట్రల్ ఇరిగేషన్ డిజైనింగ్ ఆఫీసర్ (సీడీపీవో) ఎంఎస్‌రెడ్డితో మాట్లాడారు. 45 మీటర్ల లోతు తర్వాత లైమ్‌స్టోన్ వచ్చే అవకాశం ఉందని సీసీడీవో మంత్రికి వివరించారు. ఒక్కో పంపు పనిచేయడానికి 16మెగావాట్ల విద్యుత్ అవసరమని భారీ హెచ్‌పీ సామర్థ్యం గల పంపులు అవసరమవుతాయని వివరించారు. వచ్చే 10వ తేదీ నాటికి ప్రాజెక్టు డిజైన్ వస్తుందని వెల్లడించారు. సాంకేతిక కారణాలను చూపి ఆలస్యం చేయవద్దని, ఇప్పటికే ఎంబీసీపై చాలాసార్లు సమీక్ష నిర్వహించామని, పనులలో మాత్రం ఆశించినంత పురోగతి లేదని మంత్రి ఉత్తమ్ అన్నారు. అనంతరం దొండపాడు నుంచి రామాపురం క్రాస్‌రోడ్డు వరకు రూ.20 కోట్లతో నిర్మించిన డబుల్ రోడ్డును కలెక్టర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ సీఈ రమేష్ బాబు, డీఈ శివధర్మతేజ, సత్యనారాయణ, ఆర్ అండ్‌బీ ఎస్ఈ సీతారామయ్య, డీఈ రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరాల కొండారెడ్డి, ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జ్వరంతో మూడు కిలోమీటర్లు నడిచిన ఉత్తమ్

కోదాడ మండలంలో పాలేరు వాగుపై రెడ్లకుంట ఎత్తిపోతల పనుల పరిశీలనకు వచ్చిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మొదట గ్రామశివారులోని హెలీప్యాడ్ వద్ద దిగారు. అక్కడి నుంచి మంత్రి పాలేరు వాగు వద్ద పనులను పరిశీలించేందుకు వాహనంలో బయలుదేరారు. రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు పొలాలు బురదమయంగా మారడంతో వాహనాలు నడవలేని పరిస్థితి. దీంతో ఆయన కారు దిగి బురదలోనే ఎత్తి పోతల పనులు పరిశీలించేందుకు కాలినడకన బయలుదేరారు. ఆయనతో పాటు వచ్చిన నాయకులు కొంతమంది మధ్యలోనే ఆగిపోయారు. కానీ మంత్రి ఉత్తమ్ మాత్రం పట్టుదలతో బురదలోనే మూడు కిలోమీటర్ల మేర నడిచారు. తీవ్ర జ్వరం తో బాధపడుతున్నప్పటికీ నడిచినట్లు ఆయన వ్యక్తిగత సిబ్బంది తెలిపారు. జ్వరాన్ని లెక్కచేయకుండా ఇరిగేషన్ పనులను పరిశీలించేందుకు రావడం సంతోషంగా ఉందని రైతులు తెలిపారు.

మహిళా సంఘాలు ఆర్థిక పరిపుష్టి సాధించాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్డీవో శేఖర్‌రెడ్డి

డీఆర్డీవో ఎర్రబెల్లి శేఖర్‌రెడ్డి

కనగల్, జూన్27 (ఆంధ్రజ్యోతి): మహిళా సంఘాలు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక పరిపుష్టిని సాధించాలని డీఆర్డీవో ఎర్రబెల్లి శేఖర్‌రెడ్డి అన్నారు. కనగల్ మహిళా సమాఖ్య కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సంఘబంధం సభ్యులకు శుక్రవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పలు పథకాలను అమలు చేస్తోందన్నారు. రుణాలు తీసుకున్న సభ్యులు సకాలంలో బకాయిలు చెల్లించాలన్నారు. సక్రమంగా రుణాలు చెల్లించే సంఘాలకు ప్రాధాన్యం ఉంటుంటదన్నారు. గ్రామాల్లో సాంఘిక దురాచారాలను రూపుమాపేందుకు మహిళా సంఘాలు సామాజిక బాధ్యతగా ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రాజేశ్వరి, కార్యదర్శి గీత, కోశాధికారి సుచిత్ర, ఏపీఎం నరహరి, సీసీలు వసంత, ప్రభాకర్, విజయలక్ష్మి, ధనలక్ష్మి, లలిత పాల్గొన్నారు.

వైభవంగా జగన్నాథ రథయాత్ర



జిల్లాకేంద్రంలో కొనసాగుతున్న జగన్నాథుడి రథయాత్ర





జగన్నాథ స్వామి రథయాత్ర శనివారం నల్లగొండలో నిర్వహించారు. ఇస్కాన్ ఆధ్వర్యంలో రథయాత్ర జిల్లాకేంద్రంలో కన్నుల పండువగా సాగింది. శివాజీనగర్‌లోని టీటీడీ కల్యాణ మండపం నుంచి క్లాక్‌టవర్ మీదుగా పట్టణ పురవీధుల గుండా కొనసాగింది. భజనలు, కోలాటాలు, భక్తి గీతాలతో సాగిన రథయాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

● ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నల్లగొండ

ఆరుగురు ఏఎస్‌ఐలకు ఎస్‌ఐలుగా పదోన్నతి

నల్లగొండ క్రైం, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఆరుగురు ఏఎస్‌ఐలకు ఎస్‌ఐలుగా ప్రమోషన్ కల్పిస్తూ ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా పదోన్నతులు పొందిన ఏఎస్‌ఐలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాం తదితరులు ఉన్నారు.

సారా అక్రమ రవాణా చేస్తే చర్యలు

హుజూర్‌నగర్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : సారా తయారు చేసి అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎక్సైజ్ అధికారి లక్ష్మానాయక్ హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో సర్కిల్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన 23 వాహనాలకు శుక్రవారం వేలం నిర్వహించారు. ఆయా వాహనాలకు రూ.3.6 లక్షలు ఆదాయం లభించిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సారా రవాణా చేసే వారిపై నిఘా ఏర్పాటుచేసి కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎక్కువసార్లు పట్టుబడిన వారిపై పీడీయాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐ నాగార్జునరెడ్డి, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

చిలుకూరు, జూన్ 27(ఆంధ్రజ్యోతి): చిలుకూరు మండలకేంద్రంలో శుక్రవారం విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి చెందింది. బాధితుడు మాధవరపు చిన్న వెంకటి తెలిపిన వివరాల ప్రకారం.. రోజు మాదిరిగానే మేత కోసం పొలాలకు వెళ్లిన సమయంలో జానకీనగర్ స్టేజీ వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఉన్న తీగలకు ప్రమాదవశాత్తు గేదెలు తగలటంతో పాడి గేదె మృతిచెందింది. గేదె విలువ రూ.90 వేల ఉంటుందని బాధితుడు తెలిపారు.

వివాహేతర సంబంధంతోనే హత్య

● నకిరేకల్ మండలం నోముల గ్రామంలో యువకుడిని కొట్టి చంపిన కేసులో ముగ్గురు అరెస్టు

నకిరేకల్,జూన్ 27(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలం నోముల గ్రామంలో నర్సింగ్ జానయ్య కొట్టి హత్య చేసిన కేసులో ముగ్గురిని నకిరేకల్ పోలీసులు అరెస్టు చేశారు. నకిరేకల్‌లో సీఐ పి.రాజశేఖర్ శుక్రవారం కేసు వివరాలను వెల్లడించారు. నోముల గ్రామానికి చెందిన నర్సింగ్ జానయ్య(34) ఈ నెల 20న వివాహేతర సంబంధం కొనసాగించే మహిళ ఇంటికి వెళ్లాడు. దీంతో అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు జానయ్యను చీరతో చెట్టుకు కట్టేసి కళ్లలో కారం చల్లి కర్రలతో, పత్తిచేల్లో గడ్డి చెక్కె పారతో తీవ్రంగా కొట్టారు. జానయ్యను చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లగా అదే రోజు రాత్రి మృతి చెందాడు. ఈ నేపథ్యంలో నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విచారణ చేపట్టగా ఈ నెల 27వ తేదీన ఉదయం 6.10 గంటలకు సమయంలో తాటికల్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద నోముల గ్రామానికి చెందిన మృతుడి తల్లి నర్సింగ్‌ప్రమీల ఫిర్యాదు మేరకు జానయ్య హత్య కేసులో చవ్వా ధనలక్ష్మి, చవ్వా నాగరాజు, చవ్వా దివ్యను అరెస్టు చేసి విచారించగా నేరాన్ని ఒప్పుకున్నట్లు చెప్పారు. చవ్వా ధనలక్ష్మి తమ గ్రామానికి చెందిన జానయ్యతో కొంత కాలంగా వివాహేతర సంబంధం పెట్టుకుందని ఈ విషయంలో ధనలక్ష్మికి, ఆమె భర్త మధ్య గొడవలు జరిగాయన్నారు. జానయ్యను చంపితే వారి మధ్య ప్రశాంతత ఉంటుందని భావించి పథకం ప్రకారం ధనలక్ష్మి ఈనెల 20న జానయ్యను ఇంటికి పిలిపించుకుందన్నారు. జానయ్య ఇంటి వెనుక నుంచి ఇంట్లోకి రాగానే ధనలక్ష్మి, ఆమె భర్త నాగరాజు కలిసి జానయ్యను పట్టుకోగా కుమార్తె దివ్య కారంపొడి తీసుకవచ్చి జానయ్య కండ్లలో గుప్పిందన్నారు. అనంతరం జానయ్యను ఇంటి ఎదురుగా ఉన్న చెట్టుకు కట్టివేసి ధనలక్ష్మి కర్రతో, పత్తిచేనులో గడ్డి చెక్కే పారతో కొట్టగా నాగరాజు కర్రతో తీవ్రంగా కొట్టారు. తీవ్రంగా గాయపడిన జానయ్యను నల్లగొండ ఆస్పత్రికి అంబులెన్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ అదేరోజు రాత్రి చనిపోయాడు. నేరస్థలం నుంచి రెండు కర్రలు, తాడు, చీరను స్వాధీనం చేసుకున్నామన్నారు. నేరస్తులైన చవ్వా ధనలక్ష్మి కూలీ పనులు చేసుకొని జీవిస్తుండగా చవ్వా నాగరాజు ఆటో నడుపుతాడని దివ్య విద్యను అభ్యసిస్తుందన్నారు. ఈ కేసును ఛేదించిన నకిరేకల్ సీఐ రాజశేఖర్, ఎస్‌ఐ బి.లచ్చిరెడ్డి, టి.కృష్ణాచారి, సిబ్బంది ఎం. శ్రీనివాస్, వి.సురేష్, డి. శ్రీకాంత్, జనార్ధన్, మధుకర్, వెంకటేశ్వర్లును ఎస్పీ శరత్ చంద్రపవార్ అభినందించారు.



వివరాలు వెల్లడిస్తున్న నకిరేకల్ సీఐ రాజశేఖర్

అక్రమంగా హద్దురాళ్లు పాతారని..

● తహసీల్దార్ కార్యాలయం ఎదుట పెట్రోల్ బాటిళ్లతో రైతుల ఆందోళన ● నల్లగొండ జిల్లా నిడమనూరులో ఘటన

నిడమనూరు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): తాతల కాలం నాటి నుంచి తాము కబ్జాలో ఉంటున్న భూమిలో రెవెన్యూ అధికారులు అక్రమంగా హద్దురాళ్లు పాతారని ఆరోపిస్తూ రైతులు పెట్రోల్ బాటిళ్లతో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. నల్లగొండ జిల్లా నిడమనూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం జరిగింది. నిడమనూరు మండలం ముప్పారం గ్రామానికి చెందిన తెల్కపల్లి చినవెంకయ్య 45 ఏళ్ల క్రితం ఇతరుల వద్ద 720 సర్వే నంబరులో 10 ఎకరాల భూమిని కొనుగోలు చేసి సేద్యం చేసుకున్నాడు. ఆయన తదనంతరం వారసులు, మనవళ్లు కూ డా ఆ భూమిలో సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కానీ అదే గ్రామానికి చెందిన చెరుకుపల్లి అశోక్ పట్టా కంటే తనకు భూమి తక్కువ ఉందని, సర్వే చేయాలని ఫిర్యాదు చేయడంతో రెవెన్యూ అధికారులు సర్వే చేసి చిన వెంకయ్య భూమిలో హద్దురాళ్లు పాతారు. 45 ఏళ్లుగా ఆ భూమిలో తాము కబ్జా ఉండగా తమకు తెలియకుండా హద్దురాళ్లు ఎలా పెడతారని ఆయన మనవళ్లు తెల్కపల్లి శంకర్, తెల్కపల్లి రాజు, తెల్కపల్లి ప్రసాద్, తెల్కపల్లి అశోక్, తెల్కపల్లి నాగరాజు, తెల్కపల్లి నవీన్ తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి భూమి కొనుగోలుకు సంబంధించిన దస్తావేజు పత్రాలను తహసీల్దార్‌కు చూపించగా ఇవి పనికిరావు అని విసిరివేశారు. దీంతో మనస్తాపానికి గురై పెట్రోల్ బాటిళ్లతో ఆందోళనకు దిగారు. ఇంతలో సిబ్బంది వచ్చి నచ్చజెప్పారు. భూమి కొనుగోలుకు సంబంధించిన పత్రాలు తమ వద్ద ఉన్నాయని రైతులు తెలిపారు. తహసీల్దార్ తమ పట్ల దురుసుగా ప్రవర్తించారని, చస్తే మాకేంటని అనడంతో మనస్తాపానికి గురయ్యామని రైతులు వాపోయారు.

తహసీల్దార్ వివరణ

పెట్రోల్ బాటిళ్లతో తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులు ఆందోళన చేసిన విషయం గురించి తహసీల్దార్ జంగాల కృష్ణయ్యను వివరణ కోరగా దళితుల భూమిని ఆక్రమించినట్లు ఫిర్యాదు రావడంతో సర్వే చేసినట్లు చెప్పారు. అదే విషయం చెబుతుండగా వారే దురుసుగా ప్రవర్తించి కుర్చీలను తన్నారని తెలిపారు. సీసీ ఫుటేజీ గమనించి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామన్నారు.

బైండోవర్ నిబంధనలు ఉల్లంఘన

● సూర్యాపేట జిల్లాలో ఇద్దరు వ్యక్తుల నుంచి రూ. 2 లక్ష నగదు జప్తు

సూర్యాపేటక్రైం, జూన్ 27, (ఆంధ్రజ్యోతి): బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించిన ఇద్దరు వ్యక్తుల నుంచి పూచీకత్తుగా ఉన్న నగదును జప్తు చేసినట్లు సూర్యాపేట ఎస్పీ కొత్తపల్లి నర్సింహ తెలిపారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం మిర్యాల గ్రామానికి చెందిన కనకటి వెం కన్న, కనకటి శ్రవణ్‌పై గతంలో ఉన్న కేసుల నేపథ్యంలో దాదాపుగా 9నెలల క్రితం స్థానిక పోలీసులు తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఇద్దరు వ్యక్తులు ఏడాది పాటు ఎలాంటి నేరాలకు పాల్పడకుండా ఉండాలి. లేకుంటే ఒక్కొక్కరు రూ.లక్ష చొప్పున చె ల్లించాల్సి ఉంటుందని బైండోవర్ సమయంలో పేర్కొన్నారు. ఈ క్రమంలో వెంకన్న, శ్రవణ్ ఈ ఏడాది మార్చిలో మిర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మెంచు చక్రయ్యను హత్య చేసిన ఘటనలో ప్రధాన నిందితులుగా ఉన్నారు. ఇద్దరిపై పోలీసులు పీడీ యాక్టు నమోదు చేసి చంచల్‌గూడ జైలుకు పంపారు. కాగా బైండోవర్ కాలపరిమితిలో ఉండగానే హత్యానేరానికి పాల్పడడంతో ఇద్దరు వ్యక్తుల నుంచి ఒక్కొక్కరి వద్ద రూ.లక్ష నగదును జప్తు చేసి ప్రభుత్వ ఖాతాలో జమ చేసినట్లు చెప్పారు. అలవాటుగా నేరాలకు పాల్పడే వారిని, ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిని, శాంతిభద్రతలకు వి ఘాతం కలిగించే వారిని మళ్లీ నేరాలకు పాల్పడకుండా ఉండేందుకు తహసీల్దార్ వద్ద ఆరు నెలలు, ఏడాది కాలానికి బైండోవర్ చేయనున్నట్లు చెప్పారు అలాంటి వారిలో మార్పు కోసం బైండోవర్ చేస్తామని ఒకవేళ బైండోవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే పూచీకత్తుకు బైండోవర్ చేయబడ్డారో మొత్తం జప్తు చేయడం జరుగుతుందన్నారు.

హోటల్ నిర్వాహకులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



హోటల్‌లో ఆహార పదార్థాలను తనిఖీ చేస్తున్న అధికారులు

సూర్యాపేటటౌన్, జూన్ 27(ఆంధ్రజ్యోతి): హోటల్ నిర్వాహకులు ఆహార పదార్థాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఫుడ్ సేఫ్టీ సూర్యాపేట జిల్లా అధికారి బి.ప్రభాకర్ సూచించారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 30 ఆహార వ్యాపార దుకాణాలను పరిశీలించి అవగాహన కల్పించారు. ఫుడ్ సేఫ్టీ ఆన్‌వీల్స్ మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌ను ఉపయోగించి తక్షణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆహార విక్రయ నిర్వాహకులు నూనె, కారం, పసుపు, మసాలా, టీపొడి, పాల నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. ఈడ్రైవ్‌లో గుర్తించిన టీ పొడి, ఫిల్టర్ పెప్పర్ స్పాట్ టెస్ట్, నూనెను టీపీసీ మీ టర్ టెస్టు, నిర్వహించగా కొన్ని నమూనాల్లో ఆహార పరిరక్షణ ప్రమాణాల లోపాలు ఉన్నట్లు గుర్తించి వెంటనే వాటిని ధ్వంసం చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ ఎం. వెంకటపతి, శాంపిల్ అసిస్టెంట్ సంతోష్, మహేష్ పాల్గొన్నారు.

నల్లగొండ జిల్లాలో రైళ్ల రాకపోకల వివరాలు

మిర్యాలగూడ మీదుగా.. గుంటూరు, విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం వైపునకు..

నెం	ట్రైన్ నెం	రైలు పేరు	వచ్చేది	పోయేది	వారం
1.	07609	పూర్ణ- తిరుపతి స్పెషల్	00-13	00-15	గురువారం
2	17232	నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్	01-29	01-30	ఆది/మంగళ
3	17222	లోకమాన్యతిలక్-విశాఖ ఎక్స్‌ప్రెస్	04-14	04-15	సోమ/శుక్ర
4	12806	జన్మభూమి సూపర్‌ఫాస్ట్	08-57	08-58	డైలీ
5	12756	భావ్‌నగర్ సూపర్‌ఫాస్ట్	09:30	09:31	ఆదివారం
6	07791	కాచిగూడ-నడికుడి	11:55	11:57	ఆదివారం మినహా
7	07046	సికింద్రాబాద్-డిబ్రూఘర్ స్పెషల్	13:05	13:06	సోమవారం
8	07638	శ్రీనగర్ - తిరుపతి	13:06	13:07	మంగళవారం
9	07699	నాగర్‌సోల్-బెజవాడ	13:10	13:11	ఆదివారం
10	17230	శబరి ఎక్స్‌ప్రెస్	14:22	14:23	డైలీ
11	17645	రేపల్లె ఎక్స్‌ప్రెస్	14:46	14:47	డైలీ
12	12704	ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్	17:54	17:55	డైలీ
13	12748	పల్నాడు ఎక్స్‌ప్రెస్	18:00	18:01	డైలీ
14	17016	విశాఖ ఎక్స్‌ప్రెస్	18:44	18:45	డైలీ
15	12604	చెన్నై సూపర్‌ఫాస్ట్	19:14	19:15	డైలీ
16	12734	నారాయణాద్రి సూపర్‌ఫాస్ట్	20:04	20:05	డైలీ
17	07446	లింగంపల్లి- కాకినాడస్పెషల్	20:54	20:55	మంగళ, గురు, శని
18	08580	సికింద్రాబాద్ - విశాఖ స్పెషల్	21:30	21:32	గురువారం
19	07509	హైదరాబాద్ - తిరుపతి స్పెషల్	22:02	22:03	గురువారం
20	07435	నాగర్‌కోల్ వీక్లి స్పెషల్	22:20	22:22	శుక్రవారం
21	07189	హెచ్‌సాహిబ్- ఈరోడ్ స్పెషల్	23:07	23:09	శుక్రవారం
22	08586	మహబూబ్‌నగర్-విశాఖపట్నం	23:10	23: 12	బుధవారం
23	07165	హైదరాబాద్ - కటక్ స్పెషల్	23:10	23:12	గురువారం
24	67775	డెమో	23:40	---	డైలీ
25	07191	కాచిగూడ మధురై స్పెషల్	23:15	23:17	సోమవారం
26	07695	సికింద్రాబాద్-రామంతపురం స్పెషల్	23:20	23:21	బుధవారం
27	67777	డెమో	---	23:45	డైలీ

మిర్యాలగూడ మీదుగా.. నల్లగొండ, హైద్రాబాద్, సికింద్రాబాద్ వైపునకు..

నెం.	ట్రైన్ నెం	రైలు పేరు	వచ్చేది	పోయేది	వారం
1	07610	తిరుపతి- పూర్ణ స్పెషల్	01-20	01-21	బుధవారం
2	12603	చెన్నై సూపర్‌ఫాస్ట్	01:39	01:40	డైలీ
3	07192	మధురై- కాచిగూడ ఎక్స్‌ప్రెస్	01:45	01:47	గురువారం
4	07436	నాగర్‌సోల్ - కాచిగూడ వీక్లీ స్పెషల్	02:00	02:02	శుక్రవారం
5	12733	నారాయణాద్రి సూపర్‌ఫాస్ట్	02:43	02:45	డైలీ
6	08585	విశాఖ-మహబూబ్‌నగర్	02:45	02:47	బుధవారం
7	07632	నాగర్‌సోల్-హైదరాబాద్	02:45	02:47	సోమవారం
8	17015	విశాఖ ఎక్స్‌ప్రెస్	03:29	03:30	డైలీ
9	07445	కాకినాడ పోర్ట్-లింగంపల్లి ఎక్స్	03:39	03:40	మంగళ/గురు/శని
10	07510	తిరుపతి- హైదరాబాద్‌స్పెషల్	03:55	03:56	శనివారం
11	67778	డెమో	05:30	---	డైలీ
12	67776	డెమో	----	05:35	డైలీ
13	08579	విశాఖ-సికింద్రాబాద్	05:44	05:45	గురువారం
14	12703	ఫలక్‌నామా సూపర్‌ఫాస్ట్	06:51	06:52	డైలీ
15	07696	రామంతపురం-సికింద్రాబాద్	07:04	07:05	శనివారం
16	12747	పల్నాడు సూపర్‌ఫాస్ట్	07:40	07:41	డైలీ
17	17229	శబరి ఎక్స్‌ప్రెస్	08:32	08:33	డైలీ
18	17646	రేపల్లె ఎక్స్‌ప్రెస్	11:05	11:06	డైలీ
19	07047	డిబ్రూఘర్-సికింద్రాబాద్‌స్పెషల్	11:20	11:22	శనివారం
20	12755	భావ్‌నగర్ ఎక్స్‌ప్రెస్	11:32	11:33	గురువారం
21	12805	జన్మభూమి సూపర్‌ఫాస్ట్	15:10	15:11	డైలీ
22	17221	లోకమాన్యతిలక్ ఎక్స్‌ప్రెస్	15:29	15:30	బుధ/శని
23	07166	కటక్- హైద్రాబాద్	15:30	15:32	గురువారం
24	07792	డెమో	16:50	16:52	ఆదివారం మినహా
25	17231	నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్	16:59	17:00	శుక్ర/ఆది
26	07190	ఈరోడ్- నిడదవోలు	18:48	18:49	ఆదివారం
27	07698	బెజవాడ-నాగర్‌సోల్	19:24	19:25	శుక్రవారం

-(ఆంధ్రజ్యోతి-మిర్యాలగూడటౌన్)

పంచలోహ విగ్రహం విక్రయిస్తామని మోసం

● నలుగురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు



సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న సీఐ చరమందరాజు

హుజూర్‌నగర్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : పంచలోహ విగ్రహం పేరుతో మోసగించిన నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలోని సర్కిల్ కార్యా లయంలో శుక్రవారం సీఐ చరమందరాజు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లా దుర్గి మండలం ఆడిగుప్పల గ్రామానికి చెందిన చల్లా పెద్దిరాజు, బత్తుల శ్రీను తమ వద్ద పంచలోహ వినాయకుడి విగ్రహం ఉందని, ఇంట్లో పెట్టుకుంటే మంచిదని హుజూర్‌నగర్ పట్టణానికి సయ్యద్ మదార్‌ను నమ్మించారు. దీంతో మదార్ విగ్రహాన్ని కొనుగోలు చేస్తానని వారికి తెలిపాడు. ఈ నేపథ్యంలో బత్తుల శ్రీనుకు పరిచయం ఉన్న కోదాడ ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఉప్పతల వినయ్, మద్దెల రజనికుమార్‌తో కలిసి పథకం ప్రకారం మదార్‌కు విక్రయించేందుకు ప్రయత్నించారు. ఈ నెల 26న మధ్యాహ్నం హుజూర్‌నగర్‌లోని రామస్వామి గట్టు వద్ద ఉంటున్న మదార్ ఇంటికి వెళ్లి పంచలోహ విగ్రహానికి డబ్బులు డిమాండ్ చేశారు. కానీ విగ్రహం ఇస్తే నే డబ్బులు ఇస్తానని మదార్ చెప్పాడు. దీంతో చల్లా పెద్దిరాజు, బత్తుల శ్రీను పంచలోహ విగ్రహానికి బదులుగా ఇత్తడి విగ్రహం అంటగట్టే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో మొదట రూ.1000లు ఇచ్చిన మదార్ అది పంచలోహ విగ్రహం కాదని గమనించి విగ్రహం వద్దని తన రూ. 1000 తనకు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో అక్కడి నుంచి వారిద్దరు పరారయ్యారు. అనంతరం మదార్ హుజూర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

విచారణ చేపట్టిన హుజూర్‌నగర్ పోలీసులు శుక్రవారం అనుమానాస్పదంగా తిరుగుతున్న చల్లా పెద్దిరాజు, బత్తుల శ్రీను, మద్దెల రజనికుమార్ ఉప్పతల వినయ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్ చేసినట్లు సీఐ చరమందరాజు తెలిపారు. సమావేశంలో ఏఎస్‌ఐ బలరామిరెడ్డి, పోలీసులు నాగరాజు, కాశీ తదితరులు పాల్గొన్నారు.

డివైడర్‌ను ఢీకొట్టిన బైక్.. యువకుడి దుర్మరణం



ఘటన స్థలంలో వివరాలు సేకరిస్తున్న పోలీసులు

యాదగిరిగుట్ట రూరల్, జూన్ 27, (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు బైక్ డివైడర్‌ను ఢీ కొట్టడంతో యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామ శివారులో శుక్రవారం జరిగింది. స్థానిక ఎస్‌ఐ కిష్టస్వామి తెలిపిన వివరాల ప్రకారం..భువనగిరి మండలం నవాత్‌పల్లి గ్రామానికి చెందిన సాయికిరణ్ (25) పెయింటర్. భార్య గర్భిణి కావడంతో ఈ నెల 26న ఉదయం ఆమెను వైద్య పరీక్షల నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లాడు. అక్కడ పరీక్షల అనంతరం ఆమెను యాదగిరిగుట్ట మండలం వెంకటాపురంలో అత్తగారి ఇంటివద్ద దించి వెళ్లి పోయాడు. అదేరోజు సాయంత్రం 5-30 గంటలకు భువనగిరిలో భార్య పరీక్ష రిపోర్టును తీసుకొని తిరిగి గుట్ట నుంచి వెంకటాపురం వెళ్తుండగా బైక్ డివైడర్ ఢీకొని మృతి చెందాడు. శుక్రవారం ఉదయం స్థానికులు రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వారు సంఘటనా స్థలం చేరుకొని సాయికిరణ్ మృతదేహం గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ చెప్పారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి



అంజయ్య(ఫైల్)

తిప్పర్తి, జూన్ 27(ఆంధ్రజ్యోతి) : విద్యుదాఘాతంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం రామలింగాలగూడెం గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వనపర్తి అంజయ్య(47) తనఇంటి ఎదుట ఉన్న ట్యాంకులో నీళ్ల ఎక్కువ అయి పొర్లుతున్నాయి. ఈ క్రమంలో నీటిని మరోవైపు మళ్లించేందుకు ట్యాంకులో ఉన్న మరో పైపు తగిలించేందుకు ప్రయత్నించాడు. అదే ట్యాంకులో ఏర్పాటు చేసిన మినీ మోటర్ విద్యుత్ వైరు నీటిలో పడింది. గమనించని అంజయ్య షాక్‌కు గురై స్పృహ తప్పి పక్కనే పడిపోయాడు. ఐదు నిమిషాల తర్వాత గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నల్లగొండ ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గ మధ్యలో మృతి చెందాడు. ఈ మేరకు భార్య వినోద ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతుడికి కూతురు, కుమారుడు ఉన్నారు.

భూ సమస్య పరిష్కరించాలని వెళ్తే ఎస్‌ఐ కొట్టాడు

నల్లగొండ జిల్లా తాస్కానిగూడెం గ్రామ రైతు ఆరోపణ



చికిత్స చేయించుకున్న అనంతరం ఓపీ చిటీని చూపుతున్న రైతు

చండూరు రూరల్, జూన్ 27(ఆంధ్రజ్యోతి): భూ తగాదాలో సమస్యను పరిష్కరించాలని పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన తనను చండూరు ఎస్‌ఐ వెంకన్న అసభ్యంగా తిడుతూ కొట్టాడని నల్లగొండ జిల్లా చండూరు మండలం తాస్కానిగూడెం గ్రామానికి చెందిన రైతు ఆవుల వెంకన్న ఆరోపించాడు. బాధితుడు వెంకన్న ఇందుకు సంబంధించిన వివరాలను శుక్రవారం విలేకరులకు తెలిపారు. తాస్కానిగూడెంలో తనకున్న పొలంలో సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని, కొద్దికాలంగా తన బాబాయి అయిన ఆవుల అంజయ్యతో గెట్ల పంచాయితీ కొనసాగుతుండటంతో పెద్ద మనుషుల సమక్షంలో పలుమార్లు పంచాయితీ పెట్టినా పరిష్కారం కాలేదన్నారు. ఈ ఘటనపై మే 23వ తేదీన స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఇరువర్గాల ఫిర్యాదుతో ఎస్‌ఐ వెంకన్న పిలిపించి పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడుకోవాలని సూచించారన్నారు. అంజయ్య వినకపోగా తనపై గొడవకు దిగుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవుల వెంకన్న ఎస్‌ఐకు తెలిపాడు. ఈ క్రమంలో ఎస్‌ఐ వెంకన్న తనను గురువారం పోలీస్ స్టేషన్‌కు పిలిపించి అసభ్యంగా మాట్లాడి, కడుపులో, తలపై, మె డపై పిడిగుద్దులు గుద్దినట్లు చెప్పారు. దీంతో కడుపు నొప్పి, మెడనొప్పి రావడంతో బంధువుల సాయంతో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి చికిత్స చేయించుకున్నానని తెలిపారు. తనను అన్యాయంగా కొట్టిన ఎస్‌ఐ వెంకన్నపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనపై సీఐ ఆదిరెడ్డిని వివరణ కోరగా, భూసమస్య, సివిల్ వ్యవహారాల్లో పోలీసులు ఎప్పుడూ జోక్యం చేసుకోరని తెలిపారు. తాస్కానిగూడెం గ్రామానికి చెందిన ఇరువురు గెట్ల పంచాయితీపై పెద్దమనుషులతో మాట్లాడుకోవాలని సూచించినా వినకుండా ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకోవడంతో వారిని పిలిపించి మాట్లాడుకోవాలని సూచించామని తెలిపారు. ఎవరిపై చేయి చేసుకోలేదని, ఆ గ్రామ పెద్ద మనుషుల ఎదుట కావాలని పోలీసులపై వెంకన్న దురుసుగా ప్రవర్తించాడన్నారు. అయినా ఎలాంటి చర్యలు తీసుకోకుండా వదిలేశామని, సొంత పంచాయితీలకు పోలీసులపై అభాండాలు వేస్తున్నారని వివరించారు.

వరకట్న వేధింపులకు తాళలేక వివాహిత ఆత్మహత్య

సూర్యాపేటక్రైం, జూన్ 27(ఆంధ్రజ్యోతి): వరకట్న వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్యకు యత్నించిన మహిళ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందిది.. డీఎస్పీ ప్రసన్నకుమార్ తెలిపిన వివరాల ప్రకారం...సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం మునియానాయక్‌తండాకు చెందిన బానోతు బిందు (20)కు ఏడాది క్రితం అదే గ్రామానికి చెందిన ధరావత్ రమేష్‌తో వివాహమైంది. కొద్ది రోజులుగా బిందు భర్త రమేష్, అతడి తల్లిదండ్రులు అదనపు కట్నం తేవాలని తరుచూ ఆమె వేధిస్తున్నారు. వేధింపులు తాళలేక బిందు ఈనెల 20వ తేదీన పురుగుల మందు తాగింది. చికిత్స నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లో ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందింది. బిందు తల్లి సాలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు.

బార్ అండ్ రెస్టారెంట్‌పై చర్యలు తీసుకోవాలి



మునిసిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

చిట్యాల, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): చిట్యాలలోని కనకదుర్గ బార్ అండ్ రెస్టారెంట్‌పై చర్యలు తీసుకోవాలని శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో మునిసిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. రెస్టారెంట్‌లో ఇస్తున్న ఆహారంలో నాణ్యత లేదని, కృతిమ రంగులు వాడుతున్నారని, అధిక ధరలు వసూలు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. టాయిలెట్స్ నిర్వహణ సరిగ్గా లేదని, బార్ ఎదుట పార్కింగ్ సౌకర్యం లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు కూనూరు సంజయ్ దాస్‌గౌడ్, గుండాల నరేష్, చికిలంమెట్ల అశోక్, మహలింగం పాల్గొన్నారు.

బార్ అండ్ రెస్టారెంట్‌కు జరిమానా: చిట్యాల పట్టణంలోని కనకదుర్గ బార్ అండ్ రెస్టారెంట్‌ను శుక్రవారం మునిసిపల్ సిబ్బంది తనిఖీ చేశారు. వంటగది, టాయిలెట్స్ పరిశుభ్రంగా లేకపోవడంతో బార్ యాజమాన్యానికి రూ. 2 వేల జరిమానా విధించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రవణ్ కుమార్, వార్డు ఆఫీసర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐదు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

దేవరకొండ, జూన్ 27(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా దేవరకొండ మండలం తాటికోల వాగు నుంచి ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను శుక్రవారం ఉదయం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు దేవరకొండ ఎస్‌ఐ నారాయణరెడ్డి తెలిపారు. వాగుల నుంచి ఇసుక అక్రమంగా రవాణా జరుగుతుందన్న సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా దేవరకొండ, మడమడక గ్రామాలకు ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకొని హరి, శ్రీను, కొండల్‌ను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

నేరేడుగొమ్ము : నేరేడుగొమ్ము మండలంలో అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను శుక్రవారం పట్టుకొని సీజ్ చేసినట్లు నేరేడుగొమ్ము ఎస్‌ఐ కోటేష్ తెలిపారు. ఇసుక అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించి పెద్దమునిగల్, బుగ్గతండా వాగుల నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.



ఆరుద్ర ఆగమనం..

వ్యవసాయంలో రైతులకు సాయంగా ఉండే జీవుల్లో ఆరుద్ర పురుగు ఒకటి. వాన చినుకులు పొలాలను తడిపిందే తడువు భూమిపొరల్లోని ఈ పురుగులు బయటకు వస్తాయి. ఆరుద్ర కార్తెలో కనిపిస్తుండటంతో ఆరుద్ర పురుగుగా రైతులు పిలుస్తుంటారు. ఈ పురుగు రాకను రైతులు శుభసూచకంగా భావిస్తుంటారు. వానపాముల్లా ఈ పురుగులు కూడా భూసారాన్ని పెంచుతాయి. శుక్రవారం నల్లగొండ జిల్లా నల్లగొండ మండలం కొత్తపల్లిలోని పొలాల్లో కనిపిస్తున్న ఆరుద్ర పురుగులు.

ఫొటో : ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నల్లగొండ



వినూత్నం.. మత్తు వదిలించడమే లక్ష్యం

● జనసమూహం వద్ద మత్తు పదార్థాల అనర్థాలపై ప్రచారం

● ప్రత్యేక అలంకరణతో ప్రజలను అవగాహన కల్పించే ప్రయత్నం

మత్తుకు బానిసలై జీవితాలను దెబ్బతీసుకుంటున్న వారి సంఖ్య ఇటీవల పెరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో సమాజంలో మార్పు రావాలని మత్తుకు బానిసలు కావద్దని, వాటితో అనేక అనర్థాలు ఉన్నాయని తెలిపేందుకు ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ తనవంతు ప్రయత్నాలు చేస్తున్నాడు. ధూమపానానికి బానిసై ఆరోగ్యం క్షీణించి మృతి చెందిన తన మిత్రుడిలా మరెవరూ కావద్దని వినూత్న రీతిలో ప్రచారం చేస్తున్నారు.

(ఆంధ్రజ్యోతి-సూర్యాపేట(కలెక్టరేట్)



మత్తు పదార్థాలతో కలిగే అనర్థాలను వివరిస్తున్న ప్రభాకర్

మత్తు పదార్థాల నిర్మూలనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అందుకోసం రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటుచేసి చర్యలు తీసుకుంటోంది. మత్తును అంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చింది. అయితే ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ మాత్రం ఒక అడుగు ముందుకేసి మత్తు పదార్థాల నిర్మూలనకు తనవంతుగా కృషి చేస్తున్నాడు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మం డలం తడకమళ్ల గ్రామానికి చెందిన ప్రభాకర్ ప్రస్తుతం సూర్యాపేటలో ఉంటున్నాడు. సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరెంట్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఎవరో ఏదో అనుకుంటారని అనుకోకుండా తనద్వారా మత్తు పదార్థాలు వాడే వారిలో కొంతైనా మార్పు వస్తే చాలనుకున్నాడు.

కలచివేసిన మిత్రుడి మృతి

ఖమ్మంలో టీటీసీ కోర్సును అభ్యసించే సమయంలో తోటి మిత్రుడు ఒకరు ధూమపానానికి బానిసయ్యాడు. దాంతో ఆరోగ్యం చెడిపోతుందని చెప్పినా పట్టించుకోకపోవడంతో అనారోగ్యం బారిన పడి మృతి చెందాడు. మిత్రుడి మృతితో తీవ్రంగా కలత చెందిన ప్రభాకర్ తన మిత్రుడి మాదిరిగా సమాజంలో మత్తుతో మరెవరు మృతి చెందవద్దని భావించాడు. అందుకోసం తనవంతుగా కొందరిలోనైనా మార్పు వస్తుందని గ్రహించి తనవంతుగా వినూత్నంగా మత్తు పదార్థాలపై ప్రచారం చేస్తున్నారు.

నల్లని చొక్కా పుర్రెల దండ...

ప్రభాకర్ తన ప్రచారానికి వినూత్న మార్గాన్ని ఎంచుకున్నారు. చెప్పే విషయం అందరికీ తెలిసిందే కావడంతో విషయం పట్ల ఆకర్షణ కోసం వినూత్నంగా సిద్ధమవుతారు. నల్లని చొక్కా, దానిపై నో డ్రగ్స్ సేవ్ లైవ్ స్లోగన్, మెడలో పుర్రెలతో కూడిన దండ, చేతిలో మైక్, నెత్తిన టోపీ, కళ్లజోడు పెట్టుకుని ప్రజలు గుమిగూడే ప్రదేశాలకు వెళ్తాడు. మత్తు పదార్థాలతో అనర్థాల గురించి ప్రజలకు వివరిస్తాడు. సొంతంగా కరపత్రాలను ముందింపజేసి వాటిని పంపిణీ చేస్తుంటారు. సూర్యాపేట పట్టణంతో పాటు సమీప మండలాల్లోని గ్రామాలు, ఇతర జిల్లాల్లో కూడా అవగాహన కల్పిస్తున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి మత్తు పదర్థాల నిర్మూలనకు తనవంతుగా కృషి చేస్తున్నారు.

మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు



మత్తు పదార్థాల వినియోగం ఇటీవల పెరిగింది. పట్టణాలతో పాటు గ్రామాల్లోనూ గంజాయి విక్రయాలు జరుగుతున్నాయి. దీంతో విద్యార్థులు, యువత అలవాటు పడి విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. మత్తు పదార్థాలతో కలిగే అనర్థాలను ప్రజలకు వివరిస్తే కొందరిలోనైనా మార్పు వస్తుందనే నమ్మకం. కొన్ని నెలలుగా జిల్లాతో పాటు ఇతర జిల్లాల్లోనూ తీరిక సమయంలో అవగాహన కల్పిస్తున్నా.

రాచకొండ ప్రభాకర్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు

రాష్ట్ర సైక్లింగ్ అకాడమీకి ఎంపికైన పరమసింహ



పరమసింహ

మర్రిగూడ, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్ సైక్లింగ్ అకాడమీ ఒలాడ్రామ్‌కి నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలానికి చెందిన ఎడ్ల పరమసింహ ఎంపికయ్యారు. మండలంలోని దామెరభీమనపల్లికి గ్రామానికి చెందిన పరమసింహ మూడేళ్ల వయసులో ఉన్నప్పుడే తండ్రి అనారోగ్యంతో మృతి చెందాడు. తల్లి ఉన్నప్పటికీ మేనమామలైన జిల్లా కిషోర్, జిల్లా అశోక్‌ల సంరక్షణలో ఉంటూ చదువుకున్నాడు. హైదరాబాద్‌లోని విక్టోరియా మెమోరియల్ పాఠశా లలో ఇటీవలే 10వ తరగతి వరకు అక్కడే చదివి ఉత్తీర్ణుడయ్యాడు. సైక్లింగ్ అకాడమీ ఎంపికకు ఇటీవల నిర్వహించిన పోటీల్లో పరమసింహ ప్రతిభ కనబరిచి సీటు సాధించారు. అకాడమీలో ఐదేళ్ల పాటు శిక్షణ పొందనున్నారు. అకాడమీలో సీటు సాధించిందుకు సహకరించిన విక్టోరియ మెమోరియల్ పాఠశాల అధ్యాపక ప్రిన్సిపాల్ భాస్కర్, వైస్ ప్రిన్సిపాల్ రవి, పాఠశాల బృందానికి అతడి మేనమామలు కృతజ్ఞతలు తెలిపారు. పరమసింహను మండల ప్రజలు, నాయకులు అభినందించారు.

ఎమర్జెన్సీపై కాంగ్రెస్ నోరు విప్పాలి



ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన వారిని సత్కరిస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి టౌన్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ 50 ఏళ్ల క్రితం ప్రధాని ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ తప్పని కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా ఒప్పుకోవాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, బీజేపీ దళిత మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్ కుమార్ అన్నారు. ఎమర్జెన్సీకి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రమైన భువనగిరిలో నిర్వహించిన బహిరంగా సభలో వారు మాట్లాడారు. ఎమర్జెన్సీ రూపకంలో ప్రజాస్వామ్యాన్ని నాయనమ్మ చేసిన హత్యను మనుమడు రాహుల్‌గాంధీ సమర్థిస్తే ధైర్యంగా ఎమర్జెన్సీ డే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎమర్జెన్సీలో కాంగ్రెస్ పార్టీ సాగించిన అరాచకాలపై నేటితరానికి బీజేపీ వివరిస్తుందన్నారు. దేశంలో గాంధీ కుటుంబం, రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం అవినీతికి పాల్పడి కుటుంబపాలన సాగించాయని ఆరోపించారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన వారిని ఈ సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం, ఎమర్జెన్సీ వ్యతిరేక కార్యక్రమ కన్వీనర్ పట్నం కపిల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక



చింతలచెరువు తేజు

హాలియా, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : నిజామాబాద్ జిల్లాలో ఈ నెల 28 నుంచి జూలై 1వ తేదీ వరకు నిర్వహించే రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు నల్లగొండ జిల్లా హాలియా పట్టణానికి చెందిన విద్యార్థి చింతలచెరువు తేజు ఎంపికయ్యారు. ఈ నెల 22న నల్లగొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినయ్ అవుట్‌డోర్ స్టేడియంలో నిర్వహించిన ఫుట్‌బాల్ జట్టుకు ఎంపికయ్యారు. తేజను ఫుట్‌బాల్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు బండారు ప్రసాద్, ఉమ్మడి జిల్లా అసోసియేషన్ చైర్మన్ గట్ల అనంతరెడ్డి, జిల్లా అసోసియేషన్ కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు, అసోసియేషన్ సభ్యులు గ్రామస్థులు అభినందించారు.

'పది' సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు విడుదల

నల్లగొండ, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలను శుక్రవారం విడుదలయ్యాయి. నల్లగొండ జిల్లాలో మొత్తం 617మందికి గాను 461మంది(74.72 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఇందులో 370మంది బాలురలో 261మంది (69.05శాతం) ఉత్తీర్ణత సాధించారు. బాలికల విభాగంలో 239మందికి గాను 200మంది (83.68శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు.

ప్రైవేట్ ఆసుపత్రులకు ఎందుకు పంపిస్తున్నారు?



వైద్యాధికారులతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు / చౌటుప్పల్ టౌన్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : చౌటుప్పల్ పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)లో రోగులపట్ల వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎందుకు ప్రైవేట్ ఆసుపత్రులకు రెఫర్ చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. నల్లగొండ జిల్లా మునుగోడు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ వైద్యఅధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. చౌటుప్పల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగులతో వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఆసుపత్రికి వచ్చిన రోగులకు వైద్యం చేయకుండా ప్రైవేట్‌కు పంపుతున్న విషయం దృష్టికి రావటంతో వెంటనే డీసీహెచ్ఎస్ చిన్ననాయక్‌కు ఫోన్ చేసి సంబంధిత వైద్యుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగులను ఎందుకు రిఫర్ చేస్తున్నారని చిన్నానాయక్‌ను ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఇక నుంచి ప్రతీ నెల వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తానని, పనితీరులో మార్పు రావాలని తాను ఆశిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా డీఎంహెచ్‌వో మనోహర్, నల్లగొండ, దేవరకొండ, చౌటుప్పల్ డిప్యూటి డీఎంహెచ్‌వోలు వేణుగోపాల్‌రెడ్డి, కళ్యాణ్‌చక్రవర్తి, యశోద, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్య బలోపేతానికి ప్రణాళికలు

మునుగోడు నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలన్నదే లక్ష్యమని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం క్యాంప్ కార్యాలయంలో విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. మండలానికి ఐదు నుంచి ఆరు వరకు క్లస్టర్ స్కూళ్లను ఏర్పాటుచేసి అభివృద్ధి పరచాలన్నారు. ముందుగా మండలానికి ఒక పాఠశాలను పైలెట్ ప్రాజెక్ట్‌గా తీసుకొని అభివృద్ధి చేయాలన్నారు. ఇందుకు రూ.285కోట్లు అవసరమవుతాయని, ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. సమావేశంలో నల్లగొండ, యాదాద్రిభువనగిరి జిల్లాల డీఈవోలు బిక్షపతి, సత్యనారాయణ, వివిధ మండలాల ఎంఈవోలు పాల్గొన్నారు.

పునరావాస కల్పనకు నిర్వాసితుల మొర

మర్రిగూడ: తమకు పునరావాసం కల్పించాలని చర్లగూడెంరిజర్వాయర్ భూనిర్వాసితులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మొర పెట్టుకున్నారు. మండలంలోని ఎరగండ్లపల్లి గ్రామంలో శుక్రవారం మార్నింగ్ వాక్ సందర్భంగా చర్లగూడెం ముంపు గ్రామ బాధితులు ఆయన కలిశారు. చర్లగూడెం రిజర్వాయర్‌లో వెంకపల్లి, వెంకేపల్లితండా, నర్సిరెడ్డిగూడెం, చర్లగూడెం గ్రామాలు పూర్తిగా ముంపుగురయ్యాయని కేవలం నర్సిరెడ్డిగూడెం గ్రామస్థులకు మాత్రమే పునరావాసం పట్టాలు పంపిణీ చేశారన్నారు. మిగిలిన గ్రామాల్లోని 1000 మందిని పునరావాసం కోసం డీఎల్ఎస్ ద్వారా అర్హులుగా గుర్తించినా పునారావాసం కల్పించలేదన్నారు. స్పం దించిన ఎమ్మెల్యే బాధితుల కోరిక మేరకు ఇరిగేషన్ అధికారులతో ఫోన్ ద్వారా సమాచారం తెలుసుకున్నారు. మదనాపురం ప్రభుత్వ భూమిలోని పునరావాసం కల్పిస్తామని బాధితులకు పట్టా ధ్రువపత్రాలు పంపిణీ చేస్తామన్నారు.

సాగర్ సమాచారం

పూర్తిస్థాయి నీటి మట్టం	590.00 అడుగులు
టీఎంసీలు	312.0450
ప్రస్తుత నీటి మట్టం	514.20 అడుగులు
టీఎంసీలు	138.9118
ఎడమకాల్వకు నీటి విడుదల	నిల్
కుడికాల్వకు	నిల్
విద్యుత్ కేంద్రం ద్వారా	నిల్
క్రస్ట్ గేట్ల ద్వారా	నిల్
ఎస్ఎల్‌బీసీ ద్వారా	450 క్యూసెక్కులు
వరద కాల్వ ద్వారా	నిల్
ఇన్‌ఫ్లో	నిల్
అవుట్‌ఫ్లో	450 క్యూసెక్కులు
ఎన్ని గేట్ల ద్వారా	నిల్

పులిచింతల ప్రాజెక్టు

పూర్తిస్థాయి నీటి నిల్వ	45.77 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ	24.41 టీఎంసీలు
పులిచింతలకు నీటి రాక	నిల్
అవుట్‌ఫ్లో	300 క్యూసెక్కులు
ఎన్ని గేట్ల ద్వారా	నిల్

మూసీ నీటిమట్టం

పూర్తిస్థాయి నీటి మట్టం	645 అడుగులు
టీఎంసీలు	4.46
ప్రస్తుత నీటి మట్టం	641.50 అడుగులు
టీఎంసీలు	3.57
ఎన్ని గేట్ల ద్వారా	నిల్
ఇన్‌ఫ్లో	6.82క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	90.77క్యూసెక్కులు

ఆసక్తి చూపని టెండరుదారులు

యాదగిరిగుట్ట, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానంలో శుక్రవారం పలు విభాగాలకు టెండర్లు నిర్వహించగా టెండరుదారులు నిరాసక్తత కనబర్చారు. మొత్తం 23 టెండర్లకు ఆరింటికి మాత్రమే ప్రధానకార్యాలయంలో టెండర్లు నిర్వహించారు. సత్యదేవుడి వ్రతాల వద్ద పూలు, పండ్లు విక్రయించే హక్కుకు ఆరు, కొండకింద పార్కింగ్ వద్ద బొమ్మల దుకాణం కోసం ఆరు, పట్టణంలో పాతబస్టాండ్ ఎదురుగా అద్దె గదుల కోసం రెండు, యోగానంద నిలయం దుకాణాలకు గాను రెండు, భూదాన్ పోచంపల్లి మండలం ఇంద్రియాల సుమారు 2 ఎకరాల వ్యవసాయ భూమి కౌలు రెండు, స్వామివారి ఫొటో ముద్రణ, సరఫరాకు సంబంధించి 2 టెండర్లు మాత్రమే వచ్చాయి. వీటిలో కొన్నింటికి ఎక్కువ, మరికొన్నింటికి తక్కువగా కోట్ చేయడంతో కమిషనర్ అనుమతి కోసం పంపనున్నట్లు డీఈవో దోర్బల భాస్కరశర్మ తెలిపారు. కాగా ఈ నెల 23న దేవస్థాన లీజెస్ విభాగానికి సంబంధించి టెండర్లను ఆహ్వానించారు.

కేవలం ఆరు లీజులకు మాత్రమే టెండరుదారులు ఆసక్తిచూపగా 17లీజుల కోసం ఎవరూ ముందుకు రాకపోవడం టెండరుదారుల మధ్య చర్చనీయాంశంగా మారింది. వివిధ పూజలకు దేవస్థానం అందించే సేవలు, వస్తు సామగ్రికి భక్తులు టెండరు ద్వారా దక్కిన దుకాణాల్లో విక్రయించే వస్తువులకు ఆదరణ చూపడం లేదని టెండరుదారులు వాపోయారు. టెండరు ప్రక్రియలో అనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి, డీఈవో దోర్బల భాస్కరశర్మ, జిల్లా దేవాదాయ శాఖ పర్యవేక్షకురాలు వెంకటలక్ష్మీ, ఏఈవో గజవెల్లి రమేష్‌బాబు, బీ-5 విభాగం పర్యవేక్షకుడు యాస రాకేష్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● **సూచిక బోర్డుల పరిశీలన**

యాదగిరిగుట్ట, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామివారి దివ్యక్షేత్రంలో సూచిక బోర్డులను శుక్రవారం దేవాదాయ కమిషనర్, ఈవో ఎస్. వెంకట్రావు అధికారులతో కలిసి పరిశీలించారు. ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసేందుకు సూచిక బోర్డుల నమూనాను రూపొందించగా సంబంధిత స్థలంలో బిగించేందుకు చర్యలు తీసుకోవాలని ఈవో ఆదేశించారు. ఆయన వెంట డీఈవో దోర్బల భాస్కరశర్మ, ఏఈవో గజ్వేల్లి రఘు, ఆలయ సివిల్ ఈఈ జిల్లెల దయాకర్‌రెడ్డి ఉన్నారు.



సూచిక బోర్డులను పరిశీలించి సూచనలు చేస్తున్న ఈవో వెంకట్రావు

నిత్యపూజా కైంకర్యాలు

ఉదయం 3.30 గంటలకు ఆలయాన్ని తెరుస్తారు
సుప్రభాతసేవ : ఉదయం 3.30-4 గంటల వరకు
ఆరాధన : 4-4.30వరకు, **బాలభోగం:**4.30-5.15వరకు
నిజాభిషేకం: 5.15-6.15, **పుష్పాలంకరణ సేవ:** 5.30-6.00
సహస్రనామార్చనలు: 6.15 నుంచి 7 గంటల వరకు
రాజభోగం: 11.45-12.30, మధ్యాహ్నం 3-4 గంటలవరకు ఆలయం మూసివేత
తిరువారాధన:సాయంత్రం 7-7.45, **సహస్రనామార్చన:**రాత్రి 7.30-8.15
ఆరగింపు: 9-9.45, **శయనోత్సవ దర్శనం:** 9.30- 9.45ద్వార బంధనం
ఉచిత దర్శనం:ఉదయం 6-7.30, 10-11.45 సాయంత్రం 5-7,రాత్రి 8.15-9
వీఐపీ దర్శనాల వేళలు: ఉదయం 9-10, సాయంత్రం 4-5వరకు

వైభవంగా మట్టపల్లివాసుడి కల్యాణం



కల్యాణతంతు నిర్వహిస్తున్న వేదపండితులు

మఠంపల్లి, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని మట్టపల్లి దేవాలయంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య శాశ్వత కల్యాణాన్ని శుక్రవారం అర్చకులు వేదమంత్రోచ్ఛరణాల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిత్యపూజలతో పాటు పంచామృతాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చనలు, అనంతరం కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు చెన్నూరి విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈవో సిరికొండ నవీన్, ఆలయ అర్చకులు, ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

నైపుణ్య ఇంజనీర్లను దేశానికి అందిస్తాం

● **ఎంజీయూ ఉపకులపతి అల్తాఫ్ హుస్సేన్**



వైజ్ఞానిక ప్రదర్శనను తిలకిస్తున్న వీసీ అల్తాఫ్‌హుస్సేన్

నల్లగొండ, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): నైపుణ్యాలు కలిగిన ఇంజనీర్లను దేశానికి అందించేలా కృషి చేస్తామని ఎంజీయూ ఉపకులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్ర సమీపంలోని ఎంజీయూలో శుక్రవారం ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన వైజ్ఞానిక ఆవిష్కరణల ప్రదర్శనను ఆయన ప్రారంభించి, మాట్లాడారు. నైపుణ్యాలు కలిగిన మానవవనరుల ఉత్పత్తి లక్ష్యంగా స్థాపించిన ఎంజీ యూనివర్సిటీ లక్ష్యం దిశగా పయనానికి నేటి వైజ్ఞానిక ప్రదర్శన నిదర్శనమన్నారు. విద్యార్థులు తమ అధ్యాపకుల ప్రోత్సాహంతో చేసిన ఆవిష్కరణలు వారి సున్నితత్వానికి, సామాజిక స్పృహకు నిదర్శనమన్నారు. విశ్వ విద్యాలయ రూ.3.5లక్షల ఆర్థిక సహకారంతో ఎనిమిది మంది విద్యార్థుల సామర్థ్యం కలిగిన సోలార్ క్యాంపస్ కారును రూపొందించడం హర్షించదగ్గ విషయమన్నారు. నాలుగు గంటలు పూర్తి చార్జింగ్‌తో 90 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చన్నారు. అధునాత వాహనాల్లో ఉండే సౌకర్యాలను కల్పించడంలో విద్యార్థులు పడిన తపన స్పష్టంగా కనిపిస్తోందన్నారు. క్యాంపస్ కారుతో పాటు ఆటోమెటిక్ ఫ్లోర్‌క్లీనర్, వాయిస్ కంట్రోల్ స్మార్ట్ డస్ట్‌బిన్, ఫొటోగ్రఫిక్ క్లాక్, వీసీఆర్ బేస్డ్ రిఫ్రిజేటర్, ఎమర్జెన్సీ అలర్ట్‌సిస్టమ్, ఆటోమెటిక్ కూలర్ కంట్రోల్ సిస్టమ్, ఎలక్ట్రిక్ స్కూటర్, సోలార్ గ్రాస్ కట్టర్, అంబులెన్స్ డ్రైవర్స్ ఉపయోగించే సిగ్నలింగ్, ఎలక్ట్రిక్ స్కూటర్ వంటి ప్రాజెక్టులను రూపకల్పన చేశారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీహెచ్.సుధారాణి, ఇన్‌స్ట్రక్టర్ డ్రైవర్ ఆకుల రవి, డీన్ ఆచార్య రేఖ, మౌనిక, అవినాష్, జయంతి, నాగరాజు, మానేశ్వర్‌రావు, జ్యోతిరాణి, శ్రీనివాస్‌తో పాటు విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

నల్లగొండటౌన్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను వెంటనే విడుదల చేయాలని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన బీసీ సంక్షేమశాఖ కమిషనర్ కలిసి వినతిపత్రం సమర్పించారు. తక్షణమే నిధులు విడుదల చేసిన విద్యార్థులను ఆదుకోవాలని ఆయన కోరారు.

సమాధులు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

మర్రిగూడ, జూన్ 27(ఆంధ్రజ్యోతి): భూమిని ఆక్రమించుకొని అందులో ఉన్న సమాధులను తొలగించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని జాజుల శంకర్, జాజుల శ్రీనివాస్ ఎస్పీకి శుక్రవారం ఫిర్యాదు చేశారు. మండలంలోని తిరగండ్లపల్లి గ్రామంలో గల 7 గుంటల గ్రామానికి చెందిన వారు ఆక్రమించడమే కాకుండా మా తల్లిదండ్రుల సమాధులను కూడా తొలగించారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ చేసి తగు చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని వారు కోరారు.

ఎరగండ్లపల్లిని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

● ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి


గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

మర్రిగూడ, జూన్ 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎరగండ్లపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎర్రగండ్లపల్లి గ్రామంలో మార్నింగ్ వాకింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన వీధుల్లో తిరుగుతూ అక్కడి పరిసరాల ప్రాంతాలను పరిశీలించారు. గ్రామంలో ఉన్న సమస్యలను ఇంటింటికి వెళ్లి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ, మురుగు నీటి నిల్వ, మంచినీటి సరఫరా పైపులైన్ల వ్యవస్థ అధ్వానంగా ఉందని ప్రజల నుంచి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి చేసుకోవాలనే ఉద్దేశం ఉంటే పార్టీలకతీతంగా సహకరించుకుంటే ఎర్రగండ్లపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అన్నారు. గ్రామాల్లో చేసే అభివృద్ధి శాశ్వతంగా ఉండాలంటే గ్రామస్థులందరూ ఏకతాటిపైకి వచ్చి ఒకరికి ఒకరు సహకరించుకోవాలని సూచించారు. గ్రామ అభివృద్ధి కమిటీ ఏర్పాటై అభివృద్ధికి తోడ్పాటుకు కలిసికట్టుగా ముందుకు రావాలన్నారు. గ్రామంలో నిరంతరం విద్యుత్ లైట్లు వెలుగుతున్నాయని, వాటిని ఆఫ్ చేయటానికి ఆన్ ఆఫ్ స్విచ్‌లను ఏర్పాటు చేసి కరెంట్ వాడకాన్ని నియంత్రించాలని, గృహాలపై వెళ్తున్న కరెంటు తీగలను తొలగించాలని విద్యుత్ ఏఈకి సూచించారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే ఉపేక్షించేది లేదని, అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరవుతాయని ఆయన స్పష్టం చేశారు. ఎరగండ్లపల్లి పరిధిలో 9.24ఎకరాల్లో నిరుపేదల నిర్మాణం కోసం ప్రభుత్వం భూమిని కేటాయించిందని, ఆ భూమిని కొంతమంది కబ్జా చేసి విక్రయిస్తున్నారని గ్రామస్థులు తెలిపారు. కబ్జాకు గురైన భూమిని స్వాధీనం చేసుకొని ఆ భూమిలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటి స్థలం కేటాయించి ఇంటి నిర్మాణం చేసుకోవడానికి నిధులు కేటాయించాలని గ్రామస్థులు ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి స్పందిస్తూ ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే ఉపేక్షించేది లేదని, కబ్జా చేసిన దానిపై విచారణ నిర్వహించి ఆ స్థలంలో నిరుపేదలకు ఇందిరమ్మ పథకం కింద ఇళ్లు మంజూరు చేసి ఇళ్లు నిర్మించడానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్లు రాని నిరుపేదలు నిరుత్సాహ పడవద్దని, అర్హులైన ప్రతీ ఒక్కరికి రెండో విడతలో ఇళ్లు మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షులు శ్రీరామదాసు శ్రీనివాస్, మాల్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీను, నాయకులు జంగిలి రవి, నరసింహారెడ్డి, మేతరి యాదయ్య, పాశం సురేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు శ్రీశైలం అయితగోని వెంకన్న, చిట్యాల రంగారెడ్డి, ముర్దయ్య, మాడెం వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, బిచ్చ నాయక్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సాగునీటిని పొదుపుగా వాడుకోవాలి

● మైల సముద్రం చెరువు ఆయకట్టుకు నీటి విడుదల


నీటిని విడుదల చేస్తున్న అధికారులు, రైతులు

కనగల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): సాగు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని ఇరిగేషన్ ఏఈ సాజియా రైతులకు సూచించారు. కనగల్ మైలసముద్రం చెరువు ఆయకట్టుకు శుక్రవారం ఆయన రైతుల సమక్షంలో సాగునీటిని విడుదల చేశారు. ఈ ఆమె మాట్లాడుతూ సాగు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని రైతులకు సూచించారు. చెరువు ఆయకట్టు పరిధిలో 1250 ఎకరాల వ్యవసాయ భూమి ఉందని వివరించారు. రైతు నాయకులు నర్సింగ్ కృష్ణయ్యగౌడ్, బోగరి రాంబాబు నర్సింగ్ మురళిగౌడ్, హాఫీజుద్దీన్‌మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. సాగునీటి రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ అహ్మద్, నర్సింగ్ జానయ్య, నక్క సైదులు, కొంపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పాలసంఘం చైర్మన్, డైరెక్టర్ల ఎన్నిక

చిట్యాలరూరల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం డైరెక్టర్లు, చైర్మన్లను శుక్రవారం చిట్యాల మండలం గుండ్రాంపల్లి, వెలిమినేడులో ఎన్నుకున్నారు. గుండ్రాంపల్లి చైర్మన్‌గా మత్తుల శారద, డైరెక్టర్లుగా పోల్‌రెడ్డి శైలజ, అచ్చిన అంజమ్మలు ఎన్నికయ్యారు. ఎన్నికైన వారికి బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల నర్సింహగౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. వెలిమినేడు సంఘం డైరెక్టర్లుగా కొంపల్లి వెంకటేష్‌గౌడ్, నోముల కలమ్మను ఎన్నుకున్నారు. ఎన్నికైన వారిని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, వైస్‌చైర్మన్ బొంతల అంజిరెడ్డి, సంఘం చైర్మన్ మారగోని యాదయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మినర్సింహ, మల్లమ్మ, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వెలిమినేడులో పాలసంఘం డైరెక్టర్లను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

రాష్ట్రాన్ని పాలించడంలో కాంగ్రెస్ విఫలం

● మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీఎంపీ నర్సయ్యగౌడ్

చండూరు, జూన్ 27(ఆంధ్రజ్యోతి): రాష్ట్రాన్ని పాలించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని భువనగిరి మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం చండూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక నాలుగు విడతలుగా రైతు భరోసా ఇవ్వాల్సి ఉండగా, కేవలం రెండుసార్లు మాత్రమే ఇచ్చిందన్నారు. అదేవిధంగా రైతు రుణమాఫీ 50శాతం కూడా ఇవ్వలేదని విమర్శించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి చెందుతామనే భయంతోనే ప్రస్తుతం రైతు భరోసా నిధులు విడుదల చేసినట్లు ఆయన ఆరోపించారు. వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగిన ప్రతీసారి కాళేశ్వరం, ఫోన్‌ట్యాపింగ్ అంటూ డైవర్ట్ పాలిటిక్స్‌కు సీఎం రేవంత్‌రెడ్డి పాల్పడుతున్నారని ఎద్దేవా చేశారు. నాటి బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అవినీతిని నిష్పక్షపాతంగా విచారణ చేయాలని కోరారు. స ముద్రంలోకి వృథాగా పోయే నీరు రాయలసీమ వాడుకుంటే తప్పేంటని, నేనే దగ్గరుండి బనకచర్ల ప్రాజెక్టు కట్టిస్తానని నాటి సీఎం కేసీఆర్ అంటే, ఇప్పుడు అదే పార్టీకి చెందిన వాళ్ల మాట మార్చడం ఏమిటని ఆయన ప్ర శ్నించారు. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాలు కేంద్రప్రభుత్వ నిధులేనని, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేయడం లేదన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జోకర్‌లా మారాడని, అభివృద్ధి చేయడంతో చేతకానివాడని అన్నారు. సొంత నిధులతో అభివృద్ధి చేస్తానని చెప్పడమే గానీ, ప్రభుత్వ నిధులతో పనులు చేసే పరిస్థితి లేదన్నారు. శివన్నగూడ ప్రాజెక్టుకు పూర్తి చేయకుండా, భూనిర్వాసితులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించడంలో ఎమ్మెల్యే విఫలమయ్యారని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రానున్నదని, ఆ దిశగా ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కో కన్వీనర్ పిల్లి రామరాజు, యాదవ్, దూడల బిక్షంగౌడ్, పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం, ముదిగొండ ఆంజనేయులు, నాయకులు సముద్రాల వెంకన్న, కోమటి వీరేశం, నకిరెకంటి లింగస్వామి, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యతో ఉన్నత శిఖరాలకు ఎదగాలి

● విద్యార్థినికి నగదు ప్రోత్సాహకం అందజేసిన ఎస్‌ఐ శోభన్‌బాబు



పదితో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థినికి నగదు అందజేస్తున్న ఎస్‌ఐ శోభన్‌బాబు

నాంపల్లి, జూన్ 27(ఆంధ్రజ్యోతి): విద్యతోనే ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చని ఎస్‌ఐ శోభన్‌బాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల పదో తరగతి పరీక్షల్లో స్కూల్ టాపర్‌గా నిలిచిన ఝాన్సీకి ఆయన రూ.10వేల నగదును అందజేసి మాట్లాడారు. పాఠశాలను సందర్శించిన సమయంలో పదవ తరగతి పరీక్షల్లో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థినికి రూ.10వేలు అందిస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. ఈ మేరకు ఆర్థికసాయం అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని విద్యలో రాణించాలని కోరా రు. పాఠశాలలో నిర్వహించిన డ్రాయింగ్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పెన్ను లు, పరీక్ష ప్యాడ్లను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లలితవాణి, ఉపాధ్యాయులు జానీబేగం, మల్లీశ్వరి, రేవతి, మంజుల, అనురాధ, మమత, సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

శాంభవీదేవికి భక్తుల పూజలు, అభిషేకాలు


ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

చిట్యాలరూరల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): ఆషాఢ మాస శుక్రవారం సందర్భంగా చిట్యాల మండలంలోని నేరడ గ్రామంలో గల శ్రీమహమ్మాయి శాంభవీదేవి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం సందర్భంగా భక్తులు ఆలయానికి చేరుకుని భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారికి యాదాద్రిభువనగిరి జిల్లా రామన్నపేటకు చెందిన చొల్లేటి కల్పన, పాంగురంగాచారి అ భిషేక కార్యక్రమాలను నిర్వహించి పూజలో పాల్గొన్నారు. భక్తులు ఆలయానికి పెద్దఎత్తున హాజరై భక్తిశ్రద్ధలతో దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పు రోహితులు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

పాఠ్యపుస్తకాలు విక్రయిస్తే చర్యలు : ఎంఈవో



పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు ఉన్న గదిని సీజ్ చేసిన మండల విద్యాధికారి మల్లేష్

మునుగోడు, జూన్ 27(ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలు పాటించాలని, విరుద్ధంగా కొందరు ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలు పాఠ్య, రాత పుస్తకాలు, యూనిఫాం వంటి వివిధ స్టేషనరీ వస్తువులను విక్రయాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని మునుగోడు మండల వైద్యాధికారి (ఎంఈవో) టి. మల్లేష్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను అక్రమంగా విద్యార్థులకు విక్రయిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ నాయకులు సమాచారం మేరకు ఆ స్కూల్‌లో సోదాలు నిర్వహించి ఎంఈవో తెలిపారు. పట్టుబడిన వస్తువులను స్వాధీనం చేసుకొని సీజ్ చేశామన్నారు. చర్యలు నిమిత్తం ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

సందడిగా చండూరు సంత

చండూరు, జూన్ 27(ఆంధ్రజ్యోతి): వర్షాలు కురవడంతో రైతులు సాగుకు సన్నద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ పనులకు కావాల్సిన సామగ్రిని సమకూర్చుకుంటున్నారు. చండూరు పట్టణంలో శుక్రవారం వారాంతపు పశువుల సంత కావడంతో సందడిగా మారింది. ఎండల ప్రభావంలో వెలవెలబోయిన సంత శుక్రవారం అధిక సంఖ్యలో రైతులు, పశువులు రావడంతో కళకళలాడింది.


వ్యవసాయ సామగ్రిని కొనుగోలు చేయడానికి గుమిగూడిన రైతులు

మాదకద్రవ్యాల నిర్మూలనకు సహకరించాలి



పోలీస్‌స్టేషన్‌లో జరిగిన అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న సీఐ నాగరాజు

చిట్యాల, జూన్, 27(ఆంధ్రజ్యోతి): మాదకద్రవ్యాల నిర్మూలనకు అందరూ సహకరించాలని నార్కట్‌పల్లి సీఐ నాగరాజు కో రారు. శుక్రవారం చిట్యాల పోలీస్‌స్టేషన్‌లో అఖిల పక్ష నాయకు ల సమావేశం నిర్వహించారు. గంజాయి, మద్యం సేవించి ఎవరైనా పోలీసులకు పట్టుబడితే నాయకులు విడిపించమని ఫోన్ చేయవద్దని కోరారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో తమ విధులకు ఆటంకం కలిగించవద్దని సూచించారు. తల్లి దండ్రులు పిల్లల పెంపకంపై శ్రద్ధ వహించాలన్నారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయపార్టీల నాయకులు మాదకద్రవ్యాల నిర్మూలనలో త మవంతు సహకరం అందిస్తమని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణనాయక్, ఎస్‌ఐ అమీన్ నసీహ, మునిసిపల్ మాజీచైర్మన్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు జడల చినమల్లయ్య, పొన్నం లక్ష్మయ్య, జిట్ట నగేష్, గుండాల నరేష్‌గౌడ్, కూనూరు సంజయ్‌దాస్‌గౌడ్ పాల్గొన్నారు.



చిట్యాలలో మాట్లాడుతున్న సీఐ నాగరాజు

యువత మత్తు, వ్యసనాలకు బానిస కావొద్దు

శాలిగౌరారం: విద్యార్థులు, యువతీ యువకులు మత్తు, వ్యసనాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని శాలిగౌరారం పోలీసులు కోరారు. శాలిగౌరారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జడ్పీ హైస్కూల్, గీతాంజలి హైస్కూల్, జేఎంజే హైస్కూల్ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. గంజాయి లాంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీస్కూల్ హెచ్‌ఎం మల్లయ్య, గీతాంజలి స్కూల్ ప్రిన్సిపాల్ ప్రభంజన్, హెడ్ కానిస్టేబుల్ నర్సింహ, పీసీలు రవినాయక్, సతీష్, టీచర్లు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల అక్రమ అరెస్టులు అన్యాయం



నాంపల్లి పోలీస్‌స్టేషన్‌లో పంచాయతీ కార్మికులు

నల్లగొండరూరల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన చలో హైదరాబాద్‌కు వెళ్తున్న కార్మికులను అక్రమంగా అరెస్టు చేసి స్టేషన్లలో నిర్బంధించడం తీవ్రంగా ఖండిస్తున్నామని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చిన పాక లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని అమలు చేయలేదని ఆరోపించారు. శాంతియుతంగా చలో హైదరాబాద్ ధర్నాకు వెళుతున్న కార్మికులను ఎక్కడికక్కడ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపడతామని ఆయన హెచ్చరించారు.

అక్రమ అరెస్టులతో పోరాటాలు ఆగవు


నాంపల్లి: అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు. జీపీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్ కమిషనర్ ఆఫీస్ ముట్టడి సందర్భంగా వెళ్తున్న కార్మికులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం తగదన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో గ్రామపంచాయతీ వర్కర్లకు కాంగ్రెస్ చేసిన హామీలను అమలు చేయాలని కోరారు. వారికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో నాయకులు గాదెపాక మరియమ్మ, ఎదుల్ల రాములమ్మ, ఈరమ్మ, సులోచన, చంద్రమ్మ, వెంకటయ్య, తేజ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నేత సాయికుమార్ మృతి బాధాకరం


నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ నర్సయ్యగౌడ్, నాగం

మర్రిగూడ, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): బీజేపీ నాయకుడు సాయికుమార్ మృతి బాధాకరమని, పార్టీకి తీరని లోటని బీజేపీ మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన పానుగంటి సాయికుమార్ శుక్రవారం మృతి చెందాడు. సాయి మృతదేహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అతని కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం సాయికుమార్ అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూర నర్సయ్యగౌడ్ మాట్లాడుతూ సాయికుమార్ బీజేపీ పార్టీకి చేసిన సేవలు మరువరానివని, అతని అకాల మరణం పార్టీకి తీరనిలోటు అన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి యాస అమరేందర్ రెడ్డి, జిల్లా ఓబీసీ అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు రాజేందర్ నాయక్, పందుల రాములు గౌడ్, యారా గిరి, గ్యారగోపాల్, పరమేష్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

లండన్‌లో ఎంపీ కిరణ్‌ను కలిసిన ఎన్ఆర్ఐలు


ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎన్ఆర్ఐలు

శాలిగౌరారం, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): లండన్ క్లైమేట్ యాక్షన్ వీక్ 2025లో పాల్గొనడానికి లండన్‌కు వెళ్లిన భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్‌రెడ్డిని ఎన్ఆర్ఐలు మర్యాద పూర్వకంగా కలిశారు. శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన బుడిగె కార్తీక్, లోడే శివ ప్రసాద్, గంట శివ ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐల యోగ క్షేమాలను కిరణ్‌కుమార్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు.

పెద్ది ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం


ఆర్థికసాయం అందజేస్తున్న పెద్ది ఫౌండేషన్ చైర్మన్ పెద్ది బాల నర్సింహగౌడ్

కట్టంగూరు, జూన్ 27(ఆంధ్రజ్యోతి): కట్టంగూరులోని గాంధీనగర్ కాలనీకి చెందిన కడమంచి చిన్నయాదయ్య అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యులను శుక్రవారం పెద్ది ఫౌండేషన్ చైర్మన్ పెద్ది బాలనర్సింహ గౌడ్ పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పోగుల నర్సింహ, చెవుగోని జనార్దన్, మనోహర్, సైదులు, రాములు, నాగేశ్వర్‌రావు, రమేష్, హుస్సేన్, మల్లేష్, పోగుల సాయి పాల్గొన్నారు.

చికెన్ ధరలు	
లైవ్	135
డ్రెస్	200
స్కిన్‌లెస్	230
గుడ్డు డజన్	68
ఉష్ణోగ్రత	
గరిష్ఠం	34.0
కనిష్ఠం	23.4

సీహెచ్‌సీలో రోగులపట్ల
వైద్యుల నిర్లక్ష్యం తగదు



● మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి 7

వన మహోత్సవానికి సిద్ధం!



» నర్సరీల్లో 68లక్షలకు పైగా మొక్కలు
» వర్షాల ఆలస్యంతో కొంత నెమ్మదిగా

వానాకాలం ఆరంభమైంది. ఓ మోస్తరుతో పాటు చిరుజల్లులతో కూడిన వానలు కురుస్తున్నాయి. దీంతో వన మహోత్సవం కార్యక్రమం కింద మొక్కలునాటే కార్యక్రమానికి జిల్లాయంత్రాంగం శ్రీకారం చుట్టింది. అటవీ శాతాన్ని పెంచాలన్న ధృడ సంకల్పంతో ప్రభుత్వం ముందుకుకెళ్తోంది. జిల్లాకు నిర్దేశించిన మేరకు పకడ్బందీగా మొక్కలు నాటాలని ఇటీవల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు జారీచేశారు. జిల్లాలోని శాఖలవారీగా మొక్కలు నాటే లక్ష్యాలను నిర్దేశించారు. దీంతో అన్ని శాఖలు కూడా మొక్కలు నాటేందుకు సన్నద్ధమవుతున్నాయి.
- (ఆంధ్రజ్యోతి-నల్లగొండ)

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ ఏడాది వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా 68,70,800 మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకున్నారు. జిల్లాలోని అన్ని మండలాలు, పట్టణాలు, గ్రామాల్లో జిల్లా కేంద్రంలో ఈసారి పెద్దఎత్తున మొక్కలు నాటాలని అధికార యంత్రాంగం భావిస్తుంది. ఇందుకుగాను జిల్లాలో 844 నర్సరీల ద్వారా మొక్కలను పెంచారు. గ్రామాల్లో వననర్సరీలో పెరిగిన మొక్కలను ఆయా గ్రామాల్లోనే నాటేలా ఏర్పాట్లు చేస్తుండగా పట్టణ ప్రాంతాల్లోని నర్సరీలల్లో పెంచిన మొక్కలు పట్టణాలు, మునిసిపాలిటీలలో నాటనున్నారు. పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా 39,51,700మొక్కలు, వ్యవసాయశాఖ ద్వారా 7.66లక్షల మొక్కలు, ఉద్యానశాఖ ద్వారా 6.38లక్షల మొక్కలు జిల్లాలోని మునిసిపాలిటీల ద్వారా 8.20 లక్షల మొక్కలు నాటేందుకు శాఖల వారీగా లక్ష్యాలను విధించారు.

అడవుల శాతాన్ని పెంచేందుకు..

గత ప్రభుత్వ హయాంలో తెలంగాణకు హరితాహారం కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా అడవుల శాతం పెంచేందుకు ప్రతి ఏటా హరితహారం కార్యక్రమాన్ని వర్షకాలంలో నిర్వహించే వారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వన మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లాలో అటవీశాతం పెంచడంతో ఉపయోగం ఉంటుందన్న భావనతో ఈ కార్యక్రమం చేపడుతున్నారు. అయితే జిల్లాను పరిశీలిస్తే కేవలం నాగార్జునసాగర్, దేవరకొండ నియోజకవర్గంలోని నలమల్ల అటవీ ప్రాంతం మాత్రమే దట్టమైన అడవులతో ఉన్నాయి. అయితే ప్రతి ఏటా మొక్కలు నాటుతున్నప్పటికీ వాటిని సంరక్షణ చేపట్టకపోవడంతో అటవీశాతం ఆశించిన స్థాయిలో పెరగడం లేదు. గత ప్రభుత్వ హయాంలో పల్లె ప్రకృతి వనాలను ప్రభుత్వ భూముల్లో పెంచినప్పటికీ వాటి సంరక్షణ బాధ్యత విషయంలో నిర్లక్ష్యం చేయడంతోనే పల్లె ప్రకృతి వనాలు కూడా ఆశించిన స్థాయిలో ఎదుగుబొదుగు లేకుండా పోయాయి. తాజాగా మరోసారి కోట్లాది రూపాయలు వెచ్చించి లక్షలాది మొక్కలను పంపిణీ చేస్తున్న నేపథ్యంలో లక్ష్యం ఏ మేరకు నెరవేరుతుందనేది వేచి చూడాలి.

ప్రతీ ఇంటికి మొక్కల పంపిణీ

ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు మందగించడంతో వర్షాలు కురవడంలేదు. మే నెలాఖరులో ఆడపదడపా కురిసిన వర్షాలు తప్ప జిల్లాలో వర్షాలు పడిన దాఖలాల్లేవు. దీంతో వన మహోత్సవ కార్యక్రమం ఆలస్యమవుతుంది. ఈ జూన్ నెల మొత్తం కూడా వర్షాలు కురిసేలా కనిపించడం లేదు. దీంతో జూలై, ఆగస్టు మాసాల్లోనే వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించే అవకాశాలున్నాయి. వనమహోత్సవంలో భాగంగా ప్రతీ ఇంటికి మొక్కలు పంచనున్నారు. ప్రజలు ఏ మొక్క అడిగితే ఆ మొక్కలే అందజేయాలని భావిస్తున్నారు. గులాబీ, మందార, గన్నేరు, సీతాఫలం, జామ, ఉసిరి, అల్లనేరేడు, మునగ, తులసితోపాటు ఔషధ మొక్కలు పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, స్థలాలు, అటవీ ప్రాంతాలు, రహదారులకు ఇరువైపులా పొలాలు, చెర్వుగట్లు, పరిశ్రమలు, కమ్యూనిటీ సెంటర్లు, ఆస్పత్రులు, అంగన్‌వాడీ కేంద్రాలు మొక్కలు నాటుతారు. వనమహోత్సవ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువజన సంఘాల సహకారం తీసుకోనున్నారు.

మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించాలి : ఎస్పీ



డ్రగ్స్ నివారణపై రూపొందించిన వీడియోను విడుదల చేస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): మాదక ద్రవ్యాల వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని ఎస్పీ శరత్ చంద్రపవార్ అన్నారు. శుక్రవారం నల్లగొండ వీడియో జర్నలిస్టుల ఆధ్వర్యంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా రూపొందించిన ప్రోమోను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీడియో జర్నలిస్టులందరూ డ్రగ్స్‌పై ఒక మంచి వీడియోను తయారుచేసి సమాజ హితంకోసం పాటుపడటం అభినందనీయమన్నారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తే వెంటనే పోలీస్‌శాఖకు సమాచారం ఇవ్వాలన్నారు. వ్యసనాల బారిన యువత పడకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మాదక ద్రవ్యాలను సరఫరా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాల సందర్భంగా రూపొందించిన డ్రగ్స్, గంజాయి ప్రోమోను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో వీడియో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు అల్లి మల్లికార్జున్, వీడియో జర్నలిస్టులు శ్రీనివాస్‌గౌడ్, రవి, రఘు, వెంకన్న, సలీం, ఉపేందర్, జనార్దన్, బాలు, కుశలాచారి, జనార్ధన్, వెంకన్న, రాజు, మధు, శంకర్, రమేష్, ఐబీసీ మధు, వినోద్, హరిపాల్గొన్నారు.

చంద్రబాబును విమర్శించే అర్హత కవితకు లేదు

● టీడీపీ పార్లమెంట్ కన్వీనర్ శేఖర్‌రెడ్డి

నల్లగొండ, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును విమర్శించే అర్హత కవితకు లేదని టీడీపీ నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బనకచర్లపై అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేయకుండా చంద్రబాబుకు గోదావరి నీళ్లను గిఫ్ట్‌గా ఇస్తున్నారంటూ పేర్కొనడం ఎమ్మెల్సీ కవితకు సమజసం కాదన్నారు. ఇలాంటి అసత్యాలను తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు పోయి రాయలసీమను రత్నాల సీమగా మారుస్తామని చెప్పి, ఇప్పుడెలా మరిచిపోయారని ప్రశ్నించారు. కేసీఆర్ అంటే తమకు గౌరవం ఉందని, కానీ తెలుగుదేశం పార్టీని నామరూపాలు లేకుండా చేస్తామంటే ఊరుకునేది లేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా తెలంగాణ ధనిక ప్రాంతంగా ఉండాలని ఎంతో శ్రమపడి తెలంగాణను అభివృద్ధి చేశారన్నారు. శంషాబాద్‌లో ఎయిర్‌పోర్టు, ఐటీ కంపెనీలు, స్పోర్ట్స్ స్టేడియాలు, కళాశాలలు తెచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. చంద్రబాబు నాయుడు జైలుకు పోతే తెలంగాణ ప్రజలతోపాటు ప్రపంచంలోని అన్ని దేశాల్లో రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలు మద్దతుగా నిలిచారని, కవిత జైలుకు పోతే ఏ ఒక్కరూ సంఘీభావం తెలపలేదన్నారు. కవిత బీఆర్ఎస్ పార్టీలో, కుటుంబంలో గందరగోళం సృష్టించి తెలంగాణ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. గోదావరి నదిపై తెలంగాణ ఎన్ని సాగునీటి ప్రాజెక్టులైనా కట్టుకోమని చంద్రబాబు చెప్పారని, మిగిలిన జలాలు, సముద్రంలో కలిసే జలాలు మాత్రమే ఉపయోగించుకుంటామని చెప్పారన్నారు.

చెరువులు, కుంటల్లో ఆక్రమణలకు పాల్పడితే క్రిమినల్ కేసులు

కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్లగొండలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలాత్రిపాఠి

నల్లగొండ (కలెక్టరేట్), జూన్ 27 (ఆంధ్రజ్యోతి): చెరువులు, కుంటల్లో ఆక్రమణలకు పాల్పడితే కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. చెరువులు, కుంటల్లో ఆక్రమణలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. శుక్రవారం ఆమె ఉదయాదిత్య భవన్‌లో ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు, తహసీల్దార్లతో జిల్లా వ్యాప్తంగా చెరువులు, కుంటల ఆక్రమణలపై సమీక్ష నిర్వహించారు. గతంలో జరిగిన ఆక్రమణలను తక్షణమే అరికట్టాలని, కొత్తగా ఎలాంటి ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇకపై జిల్లా వ్యాప్తంగా అన్ని లేఔట్లు, పర్మిషన్లను నీటిపారుదల శాఖ పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాతే ఇవ్వాలని ఆదేశించారు. ఎక్కడైనా చెరువులను ఆక్రమిస్తే వెంటనే పోలీస్ కేసు నమోదు చేయాలన్నారు. నిర్మాణాల అనుమతి విషయంలో తహసీల్దార్లు, ఆర్డీవోలు తప్పనిసరిగా ఇరిగేషన్ శాఖ నుంచి నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్‌ను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. మిర్యాలగూడ డివిజన్‌లో ఇరిగేషన్ చెరువులకు సంబంధించి సర్వేను త్వరితగతిన పూర్తి చేసి, జియో కోఆర్డినేటర్లు తయారుచేసి ఒక మోడల్ డివిజన్‌గా తయారు చేయాలని సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ను ఆదేశించారు. సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి పర్వతీశ్వరరావు,సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ సుజాత పాల్గొన్నార

కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

కనగల్: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మండల కేంద్రమైన కనగల్‌లో ఈ ఏడాది నుంచి ప్రారంభమైన ప్రభుత్వ జూనియర్ కళాశాలను శుక్రవారం కలెక్టర్ సందర్శించారు.

విద్యార్థులతో కాసేపు ముఖాముఖి ముచ్చటించారు. క్లాస్ రూంలో ఇంటర్మీడియట్ సీఈసీ గ్రూపు విద్యార్థులకు అర్థశాస్త్రం పాఠాలను బోధించారు. భవిష్యత్‌ను చక్కగా రూపొందించుకోవాలని వారికి సూచించారు. పోటీ పరీక్షల గురించి అవగాహన కల్పించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సుధారాణి, అధ్యాపకులు కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో డీఐఈఓ దస్రూనాయక్, తహసీల్దార్ బి.పద్మ, ఎంఈవో వి.పద్మ, మాజీ జడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, అధ్యాపకులు జలంధర్‌రెడ్డి, కాంతయ్య మాజీ సర్పంచులు గోలి నర్సిరెడ్డి, రాంబాబు, వెంకటేశ్వర్‌రావ్,దిలీప్‌రెడ్డి పాల్గొన్నారు.

గోదాముల నిర్మాణానికి స్థల పరిశీలన

ఐదువేల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ సామర్థ్యంతో రెండు గోదాంల నిర్మాణం కోసం కలెక్టర్ ఇలా త్రిపాఠి కనగల్ సబ్ మార్కెట్ యార్డులో శుక్రవారం స్థల పరిశీలన చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డులో మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం తగు చర్యలు చేపడుతోందన్నారు. రూ.1.20కోట్ల నిధులతో హమాలీ షెడ్, విశ్రాంతి భవనం, డైనింగ్ హాల్, మూత్రశాలలు, కార్యాలయ భవనం తదితర వసతులను మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులకు సూచించారు.

కాగా మాజీ జడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్ మార్కెట్ యార్డులో సరైన వసతులు లేక రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) జె.శ్రీనివాస్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ శాఖ ఏడీ చాయాదేవి, తహసీల్దార్ పద్మ, ఏవో అమరేందర్‌గౌడ్, ఏఎంసీ కార్యదర్శి శ్రీధర్‌రాజు, ఆర్ఐ సునిత, మార్కెట్ కమిటీ సిబ్బంది వంపు ప్రేమయ్య, మామిడాల నర్సింహ, నాయకులు నర్సింగ్ మురళి, గోగు యాదయ్య, వెంకటేశ్వర్‌రావ్ పాల్గొన్నారు.

ధాన్యం ఆరబెట్టేందుకు ఏర్పాట్లు : కలెక్టర్

తిప్పర్తి: రైతుల తడిసిన ధాన్యం ఆరబెట్టేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం తిప్పర్తి మండల కేంద్రంలో నూతనంగా తీసుకొచ్చిన మొబైల్ గ్రైన్ డ్రైయర్ మిషన్‌ను ఆమె పరిశీలించారు. రైతుల ధాన్యాన్ని ఆరబెట్టేందుకు అత్యాధునిక సాంకేతితతో రూపొందించిన మిషన్‌ను తిప్పర్తి మార్కెట్‌లో ఉంచినట్లు తెలిపారు. ఈ యంత్రాన్ని సీజన్‌నుంచి అందుబాటులోకి తేవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ యంత్రం ద్వారా ధాన్యం తేమశాతం 17 కన్నా ఎక్కువగా ఉంటే ధాన్యం తేమ శాతం కూడా తగ్గించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి, పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, మేనేజర్ హరీష్, శ్రీదర రాజు, తిప్పర్తి తహసీల్దార్ కె. పరుశురామ్, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఏఓ సన్నిరాజు, రైతు కిసాన్‌సెల్ నాయకులు ముత్తినేని శ్యాంసుందర్ పాల్గొన్నారు.

మూడు నెలల్లో పూర్తి చేయండి

» రెడ్లకుంట ఎత్తిపోతలను పరిశీలించిన మంత్రి ఉత్తమ్ » అక్టోబరు నాటికి పూర్తి చేయాలని డెడ్‌లైన్



పాలేరు వాగు వద్ద అధికారులతో మాట్లాడుతున్న ఉత్తమ్

కోదాడ రూరల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : అక్టోబరు నాటికి రెడ్లకుంట ఎత్తిపోతల పథకం పనులు పూర్తిచేయాలని మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలోని రెడ్లకుంట గ్రామం వద్ద పాలేరు వాగుపై రూ. 47 కోట్లతో నిర్మిస్తున్న ఎత్తిపోతల పథకం పనుల ను ఆయన పరిశీలించి, మాట్లాడారు. పనులు నత్తనడకన సాగుతుండడం పట్ల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్‌ను ఆయన మందలించారు. ఎత్తిపోతల ఇరిగేషన్ పనులను తాను పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు పర్యవేక్షించ డం లేదన్నారు. ఈ ఎత్తిపోతలతో సుమారు 5వేల ఎకరాల భూమి సాగులోకి వస్తుందన్నారు. రెండు పంటలకు సమృద్ధిగా నీరు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఇరిగేషన్ సీఈ రమేష్‌బాబు, డీ ఈ శివధర్మతేజ, ఈఈ సత్యనారాయణ, ఎస్ఈ సీతారామయ్య, టీపీసీసీ డెలిగేట్ లక్ష్మీనారాయణరెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ వంగవీటి రామారావు, పార్టీ నాయకులు వరప్రసాద్‌రెడ్డి, మాజీ సర్పంచ్ తొండపు సతీష్, సింగిల్ విండో చైర్మన్ నంబూరి సూర్యం, ఈగల కృష్ణయ్య, రెడ్లకుంట మాజీ సర్పంచ్ సాతినేని లీలా అప్పారావుపాల్గొన్నారు.

వెల్లటూరులోనూ..

చింతలపాలెం : ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పను లు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చింతలపాలెం మండలం పాత వెల్లటూరు వద్ద నిర్మాణంలోని ఎంటీసీ ఎత్తిపోతల పనులను కలె క్టర్ తేజస్‌నందలాల్ పవార్‌తో కలిసి ఆయన పరిశీలించారు. పనుల ఆలస్యంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాజెక్టు ఆలస్యంపై సెంట్రల్ ఇరిగేషన్ డిజైనింగ్ ఆఫీసర్ (సీడీపీవో) ఎంఎస్‌రెడ్డితో మాట్లాడారు. 45 మీటర్ల లోతు తర్వాత లైమ్‌స్టోన్ వచ్చే అవకాశం ఉందని సీసీడీవో మంత్రికి వివరించారు. ఒక్కో పంపు పనిచేయడానికి 16మెగావాట్ల విద్యుత్ అవసరమని భారీ హెచ్‌పీ సామర్థ్యం గల పంపులు అవసరమవుతాయని వివరించారు. వచ్చే 10వ తేదీ నాటికి ప్రాజెక్టు డిజైన్ వస్తుందని వెల్లడించారు. సాంకేతిక కారణాలను చూపి ఆలస్యం చేయవద్దని, ఇప్పటికే ఎంటీసీపై చాలాసార్లు సమీక్ష నిర్వహించామని, పనులలో మాత్రం ఆశించినంత పురోగతి లేదని మంత్రి ఉత్తమ్ అన్నారు. అనంతరం దొండపాడు నుంచి రామాపురం క్రాస్‌రోడ్డు వరకు రూ.20 కోట్లతో నిర్మించిన డబుల్ రోడ్డును కలెక్టర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ సీఈ రమేష్ బాబు, డీఈ శివధర్మతేజ, సత్యనారాయణ, ఆర్ అండ్‌బీ ఎస్ఈ సీతారామయ్య, డీఈ రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరాల కొండారెడ్డి, ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జ్వరంతో మూడు కిలోమీటర్లు నడిచిన ఉత్తమ్

కోదాడ మండలంలో పాలేరు వాగుపై రెడ్లకుంట ఎత్తిపోతల పనుల పరిశీలనకు వచ్చిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మొదట గ్రామశివారులోని హెలీప్యాడ్ వద్ద దిగారు. అక్కడి నుంచి మంత్రి పాలేరు వాగు వద్ద పనులను పరిశీలించేందుకు వాహనంలో బయలుదేరారు. రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు పొలాలు బురదమయంగా మారడంతో వాహనాలు నడవలేని పరిస్థితి. దీంతో ఆయన కారు దిగి బురదలోనే ఎత్తి పోతల పనులు పరిశీలించేందుకు కాలినడకన బయలుదేరారు. ఆయనతో పాటు వచ్చిన నాయకులు కొంతమంది మధ్యలోనే ఆగిపోయారు. కానీ మంత్రి ఉత్తమ్ మాత్రం పట్టుదలతో బురదలోనే మూడు కిలోమీటర్ల మేర నడిచారు. తీవ్ర జ్వరం తో బాధపడుతున్నప్పటికీ నడిచినట్లు ఆయన వ్యక్తిగత సిబ్బంది తెలిపారు. జ్వరాన్ని లెక్కచేయకుండా ఇరిగేషన్ పనులను పరిశీలించేందుకు రావడం సంతోషంగా ఉందని రైతులు తెలిపారు.

మహిళా సంఘాలు ఆర్థిక పరిపుష్టి సాధించాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్డీవో శేఖర్‌రెడ్డి

డీఆర్డీవో ఎర్రబెల్లి శేఖర్‌రెడ్డి

కనగల్, జూన్27 (ఆంధ్రజ్యోతి): మహిళా సంఘాలు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక పరిపుష్టిని సాధించాలని డీఆర్డీవో ఎర్రబెల్లి శేఖర్‌రెడ్డి అన్నారు. కనగల్ మహిళా సమాఖ్య కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సంఘబంధం సభ్యులకు శుక్రవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పలు పథకాలను అమలు చేస్తోందన్నారు. రుణాలు తీసుకున్న సభ్యులు సకాలంలో బకాయిలు చెల్లించాలన్నారు. సక్రమంగా రుణాలు చెల్లించే సంఘాలకు ప్రాధాన్యం ఉంటుంటదన్నారు. గ్రామాల్లో సాంఘిక దురాచారాలను రూపుమాపేందుకు మహిళా సంఘాలు సామాజిక బాధ్యతగా ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రాజేశ్వరి, కార్యదర్శి గీత, కోశాధికారి సుచిత్ర, ఏపీఎం నరహరి, సీసీలు వసంత, ప్రభాకర్, విజయలక్ష్మి, ధనలక్ష్మి, లలిత పాల్గొన్నారు.

వైభవంగా జగన్నాథ రథయాత్ర



జిల్లాకేంద్రంలో కొనసాగుతున్న జగన్నాథుడి రథయాత్ర



జగన్నాథ స్వామి రథయాత్ర శనివారం నల్లగొండలో నిర్వహించారు. ఇస్కాన్ ఆధ్వర్యంలో రథయాత్ర జిల్లాకేంద్రంలో కన్నుల పండువగా సాగింది. శివాజీనగర్‌లోని టీటీడీ కల్యాణ మండపం నుంచి క్లాక్‌టవర్ మీదుగా పట్టణ పురవీధుల గుండా కొనసాగింది. భజనలు, కోలాటాలు, భక్తి గీతాలతో సాగిన రథయాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

● ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నల్లగొండ

మునిసిపల్ కమిషనర్‌గా శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ



మిర్యాలగూడ టౌన్, జూన్ 27(ఆంధ్రజ్యోతి): మునిసిపల్ నూతన కమిషనర్‌గా గణవేణి శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జీహెచ్ఎంసీలో గ్రేడ్-2 కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని, అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పని చేయాలన్నారు.

హామీల అమలులో ప్రభుత్వ విఫలం : బీజేపీ

మాడ్గులపల్లి, జూన్ 27(ఆంధ్రజ్యోతి): హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ మండల అధ్యక్షుడు ఇటికాల జాన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలను బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మల్లి ఖార్జున్, నరసింహ, నాగరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ నాయకుల అరెస్ట్

దామరచర్ల, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం హైదరాబాద్ కమిషనర్ కార్యాలయ ముట్టడికి వెళ్తున్న సీఐటీయూ నాయకులు, జీపీ కార్మికులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకుడు దయానంద్ మాట్లాడుతూ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో సుందరమ్మ, ప్రేమమ్మ, శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

అప్రమత్తతే ఔషధం

» దోమలతో జాగ్రత్త » ప్రాణాంతక వ్యాధుల వ్యాప్తి » ప్రారంభమైన వర్షాకాలం



మిర్యాలగూడ హన్‌మాన్‌పేటలో రోడ్ల వెంట పారుతున్న మురుగు నీరు

(ఆంధ్రజ్యోతి, మిర్యాలగూడ) :వర్షాకాలం ప్రారంభమైంది. అప్పుడప్పుడు కురుస్తున్న వర్షపు జల్లులతో నేల తేమగా మారుతోంది. రోడ్ల వెంట, గుంతల్లో, ఖాళీస్థలాల్లో నీరు నిలిచి దోమలకు నిలయంగా మారుతున్నాయి. డ్రైనేజీలు పొంగడం, బురదనీరు ఇళ్ల మధ్యలో ప్రవహించడం వల్ల దోమలు వృద్ధి చెంది పరిసర ప్రాంత ఇళ్లల్లోకి చేరి కుట్టడంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. దోమలతో మలేరియా, డెంగ్యూ, బోదవ్యాధి, చికెన్‌గున్యా తదితర వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. వ్యాధుల చికిత్సకు ప్రజలు వేలల్లో డబ్బులు నష్టపోవాల్సివస్తుంది. ప్రజలు అనారోగ్యం బారినపడకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టడంతో ప్రజారోగ్యాన్ని పరిరక్షించే వీలు ఉంటుందని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం ద్వారా ప్రాణాంతక వ్యాధుల నుంచి కాపాడుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

నిల్వ నీటిపైనే దోమల వృద్ధి..

ఇంటి పరిసరాల్లో పడవేసిన పాత్రలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, నీటిగుంతలు, ఉపయోగించని టైర్లు, తాగి పడవేసిన కొబ్బరిబొండాలు తదితర వాటిల్లోకి వర్షపు నీరు చేరి నిల్వ ఉండటం వల్ల దోమలు త్వరగా వృద్ధి చెందే అవకాశం ఉంది. మలేరియాను వ్యాపించే అనాఫిలస్, మెదడు వాపు, బోదకాలు వ్యాధులను వ్యాపింపచేసే క్యూలెక్స్, డెంగ్యూ, చికెన్‌గున్యా వ్యాధులను కలుగజేసే ఏడిస్, బోదకాలు కలిగించే మాన్సోనియా, రక్తాన్ని ఎక్కువగా పీల్చుకునే ఆర్మిజరిస్ దోమలు సెప్టిక్ ట్యాంకులు, పారిశ్రామిక వ్యర్థాల్లో పెరిగి ప్రజారోగ్యం పాడుచేస్తాయి.



పాటించాల్సిన పద్ధతులు

- దోమల వృద్ధిని అరికట్టేందుకు, అవి కుట్టకుండా రక్షణ చర్యలు చేపట్టి వ్యాధుల బారినపడకుండా ఉండేందుకు ప్రజలు చర్యలు చేపట్టాలి. అనారోగ్యం పాలుకాకుండా ఇళ్లల్లో దోమల నియంత్రణ పద్ధతులు పాటించాలి.
- నీరు నిల్వ ఉండకుండా ఇళ్లలోని పనికిరాని గుంతలను పూడ్చివేయాలి.
- ఇంటి పరిసరాల్లోని కంప చెట్లను, పిచ్చిమొక్కలను తొలగించాలి.
- ఇంటి కిటికీలకు, డోర్లకు తెరలు ఉపయోగించాలి. » నీటి నిల్వ పాత్రలపై మూతలు ఏర్పాటు చేసుకోవాలి.
- వారానికోసారి నీటిని నిల్వలను మూరుస్తూ ఉండాలి.
- లార్వా వృద్ధి చెందకుండా వాడేసిన ఆయిల్‌ను రంపపు పొట్టుతో కలిపిన ఆయిల్‌బాల్స్‌గా తయారుచేసి మురికినీటి గుంతల్లో వేయాలి. మంచాలకు దోమతెరలు వాడాలి.

గ్రామపంచాయతీలు చేపట్టాల్సిన చర్యలు

దోమలు వ్యాప్తిని అరికట్టి ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు స్థానిక సంస్థలు కొన్ని ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. జిల్లాలోని అన్ని మునిసిపాలిటీలతో పాటు గ్రామ పంచాయతీల్లో ఏడాదిన్నర కాలంగా పంచాయతీల్లో ప్రత్యేకాధికారులు పాలన సాగుతుండటంతో నిధుల లేక పాలన పడకేసింది. పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైనందున దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

- దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్న మురుగు కాల్వలు, వర్షపునీటి గుంతలు, బోరు, నల్లాల వద్ద ఉండే గుంతలు, సంపులు, తొట్టిలు తదితర ప్రదేశాల్లో మందులు పిచికారీ చేయాలి.
- దోమలు బయట తిరిగే సాయంత్రం సమయాల్లో ఫాగింగ్ యంత్రం ద్వారా వారానికి ఒకసారి పొగ వదలాలి.
- రోడ్ల వెంట, ఖాళీస్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలి.
- సైడు కాల్వలు, డ్రైనేజీల్లో దోమ లార్వాల నివారణకు చర్యలు తీసుకోవాలి.
- వీధుల్లో తేమగా ఉండే ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలి.
- వారానికోసారి డ్రైన్‌లను శుభ్రం చేయించాలి.

నివారణకు చర్యలు చేపడుతున్నాం



దోమలు వృద్ధి చెందకుండా అన్ని రకాల చర్యలు చేపడుతున్నాం. వర్షాకాలం జూన్ నెల మలేరియా మాసంగా పరిగణించి చర్యలు తీసుకుంటున్నాం. జూలై- అక్టోబరు వరకు సీజనల్ వ్యాధులే ప్రబలే అవకాశం ఉన్నందున పరిశుభ్రత చర్యలు చేపడుతున్నాం. వర్షపు నీటి నిల్వల్లో దోమలు అధికంగా వృద్ధి చెందే అవకాశం ఉన్నందున వారానికి రెండు రోజులు మంగళ, శుక్రవారాల్లో డ్రైడేగా గుర్తించి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాం. డెంగీ, మలేరియా ప్రబలే అవకాశం ఉన్న మురికి ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నాం. దోమల వల్లే కలిగే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ నివారణ పద్ధతులు పాటించాలని సూచిస్తున్నాం.

- కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా మలేరియా అధికారి

మౌలిక సదుపాయాలు కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కమిటీ సభ్యుడు మహమ్మద్ సొహాన్

దేవరకొండ, జూన్ 27(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మహమ్మద్ సొహాన్ అన్నారు. శుక్రవారం దేవరకొండలో జరిగిన యూఎస్ఎఫ్ఐ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. మూతపడిన ప్రభుత్వ పాఠశాలలను తెరిపించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. అనుమతి లేకుండా కొనసాగుతున్న, విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలపై యూఎస్ఎఫ్ఐ పోరాడుతుందన్నారు. సమావేశంలో యూఎస్ఎఫ్ఐ నాయకులు గౌతమ్, అశోక్, లక్ష్మణ్, త్రిశాంత్ పాల్గొన్నారు.

సమాచారం

ఉపాధి హామీ పథకం ఓపెన్‌ఫోరం నేడు

పెద్దవూర, జూన్ 27(ఆంధ్రజ్యోతి): మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఓపెన్ ఫోరం శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఉమాదేవి శుక్రవారం తెలిపారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా పెద్దవూరలో ఏప్రిల్ 1, 2024, నుంచి మార్చి 30, 2025 వరకు చేపట్టిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ బృందం ఈ నెల 15 నుంచి 27వ తేదీ వరకు 14వవిడత తనిఖీ నిర్వహించారని చెప్పారు. మండలంలో చేపట్టిన పనులు, వేతన చెల్లింపులపై శనివారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే ఓపెన్ ఫోరానికి సంబంధిత అధికారులు, ఉపాధిహామీ సిబ్బంది సకాలంలో హాజరుకావాలని ఆమె కోరారు.

ఎస్ఐని సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు

హాలియా, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): హాలియా పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ సాయిప్రశాంత్‌ను అనుముల మండల బీఆర్ఎస్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈసందర్భంగా ఎస్ఐని నాయకులు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, నాయకులు వడ్డే సతీష్‌రెడ్డి, దోరేపల్లి వెంకటేశ్వర్లు, నల్లగొండ సుధాకర్, సురభి రాంబాబు, చేగొండి కృష్ణ, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, రామలింగయ్య, సైదాచారి, ఎల్లయ్య పాల్గొన్నారు.



సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పబ్లిక్ డిమాండ్
PUBLIC DEMAND

రోజు విడిచి రోజువారీగా
కృష్ణా జలాలు సరఫరా చేయాలి

దేవరకొండ, జూన్ 27(ఆంధ్రజ్యోతి): దేవరకొండ మునిసిపాలిటీ పరిధిలోని కాలనీలకు రోజు విడిచి రోజువారీగా కృష్ణా జలాలు సరఫరా చేయాలని హనుమాన్‌నగర్, గాంధీనగర్, 2వ వార్డు కాలనీల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సాంకేతిక సమస్యల కారణంగా తరచూ పైపులైన్ పగులుతుండడంతో ఐదు, ఆరు రోజులకు ఒకసారి కృష్ణాజలాలు సరఫరా చేస్తుండటంతో ఇబ్బందులు పడుతున్నట్లు 2వ వార్డుకు చెందిన అంజమ్మ, శ్రీకాంత్ తెలిపారు.

● 2వ వార్డులో కోతుల బెడద అధికమైందని, బోనులు ఏర్పాటు చేసి మునిసిపల్ అధికారులు సమస్యలను పరిష్కరించాలని 2వ వార్డు ప్రజలు కోరుతున్నారు.

● రోడ్డు నిర్మాణం చేపట్టాలని దేవరకొండ పట్టణంలోని 1వ వార్డు ప్రజలు మునిసిపల్ అధికారులను కోరుతున్నారు. ఫారెస్ట్ కార్యాలయం నుంచి ముత్యాలమ్మబజార్ వరకు మంజూరైన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేశారు.

పుస్తకాలు విక్రయిస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



పాఠశాలలోని పుస్తకాలను బయటపెట్టి ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మిర్యాలగూడ టౌన్, జూన్ 27(ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలో పుస్తకాలు విక్రయిస్తున్న ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు మూడావత్ జగన్‌నాయక్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ఓ ప్రైవేట్ హైస్కూల్‌లో పుస్తకాలు విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు శుక్రవారం నాయకులతో కలిసి అడ్డుకున్నారు. అనంతరం పాఠశాల వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్‌నాయక్ మాట్లాడుతూ పాఠశాలలో అధిక ఫీజు వసూలు చేయడంతో పాటు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, టై, బెల్టులు విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఇదే విధంగా జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో విద్య వ్యాపారంగా సాగుతుండగా, చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పుస్తకాల విక్రయంపై ఎంఈవోకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వీరన్న, సాయిచరణ్, బన్నీ, మోహన్, తరుణ్ పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు



పుస్తకాల గదిని సీజ్ చేస్తున్న ఎంఈవో బాలు

మిర్యాలగూడటౌన్: నిబంధనలు అతిక్రమించే ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తప్పవని ఎంఈవో లావూరి బాలు హెచ్చరించారు. పట్టణంలోని నారాయణ ఉన్నత పాఠశాలలో స్కూల్ యాజమాన్యం పుస్తకాలు, నోట్ బుక్స్, టై, బెల్టులు విక్రయిస్తున్నట్లు విద్యార్థి సంఘాల నుంచి ఫిర్యాదులు అందడంతో తనిఖీ చేపట్టామన్నారు. పుస్తకాలు నిల్వ చేసిన గదిని సీజ్ చేసి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు, నోట్‌బుక్స్ విక్రయించరాదని, అధిక ఫీజులు వసూలు చేయకూడదన్నారు. ఫిర్యాదులు అందితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎంఈవో వెంట కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

ఎమ్మెల్యేను విమర్శించే అర్హత భగత్‌కు లేదు

● మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి

హాలియా, జూన్ 27(ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డిని విమర్శించడం మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కు మానుకు తగదని, ఆయన్ను విమర్శించే అర్హత లేదని హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీ కాకునూరి నారాయణగౌడ్ అన్నారు. హాలియా మార్కెట్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే విషయ పరిజ్ఞానం లేక మాట్లాడుతున్నారని విమర్శించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాల, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. జానారెడ్డి, జైవీర్‌రెడ్డిను విమర్శిస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. భగత్ ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని, పదేళ్లలో డబుల్ బెడ్‌రూం అని చెప్పి ఒక్క ఇంటిని కూడా కట్టలేదని, నియోజకవర్గానికి 3,500 ఇళ్లు తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డికి దక్కుతుందన్నారు. సమావేశంలో మార్కెట్ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, జిల్లా నాయకులు యడవల్లి నరేందర్‌రెడ్డి, టౌన్ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, గౌని రాజారమేష్‌యాదవ్, మజహర్, పాండునాయక్, కోట నాగిరెడ్డి, నకిరేకంటి సైదులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ జిల్లా సెక్రటరీ నారాయణగౌడ్



ఎంఈవో లక్ష్మణ్‌నాయక్‌కు పాఠశాలల సమస్యలపై వినతిపత్రం అందజేస్తున్న బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి చిరుమల్ల గోపిముదిరాజ్

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

వేములపల్లి, జూన్ 27(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి చిరుమల్ల గోపిముదిరాజ్ అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పాఠశాలలోని సౌకర్యాలపై విద్యార్థులతో ఆరాతీసి మాట్లాడారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడా, సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని అన్నారు. మధ్యాహ్న భోజనాన్ని ప్రభుత్వం మెనూ ప్రకారం తగు నాణ్యతా ప్రమాణాలతో అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో బాలబాలికలకు మరుగుదొడ్లను ఏర్పాటు చేసి వాటిని ఎప్పటికప్పుడు శుభ్రపరిచేలా చూడాలన్నారు. అనంతరం ఎమ్మార్సీ ప్రాంగణంలోని ఎంఈవో లక్ష్మణ్‌నాయక్‌కు పాఠశాలల సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు కట్టా విక్రమ్, నక్క శ్రీధర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

రుణాలను సకాలంలో చెల్లించాలి

మాడ్గులపల్లి, జూన్ 27(ఆంధ్రజ్యోతి): మహిళా సంఘాల సభ్యులు రుణాలను సకాలంలో చెల్లించాలని, మహిళల సాధికారత కోసం పనిచేయాలని ఏపీఎం భాషపాక చంద్రశేఖర్ అన్నారు. డీఆర్‌డీవో అధికారుల ఆదేశాల మేరకు లోన్ రికవరీ డ్రైవ్‌లో భాగంగా మండలంలోని మాచనపల్లి, గోపాలపురం గ్రామాల్లో సంఘ సభ్యులతో సమావేశం నిర్వహించారు. స్త్రీనిధి ఓవర్ డ్యూ బకాయి పడిన మహిళల సంఘాల సభ్యుల ఇంటింటికీ తిరిగి రికవరీ చేశారు. మాచనపల్లి గ్రామంలో రూ.1,94,600, గోపాలపురం గ్రామంలో రూ.2,44,313 రికవరీ చేసినట్లు ఆయన తెలిపారు. స్త్రీనిధి బ్యాంకు రుణాలను ప్రతి ఒక్కరూ సకాలంలో చెల్లించాలని, ప్రతీ సంఘం సభ్యురాలు స్త్రీనిధి రుణాలను గ్రామాల్లో విరివిగా పొందాలని అన్నారు. కార్యక్రమంలో సీసీ స్వాగత్‌రావు, నాగయ్య, సీఏ సైదులు, ఉమామహేశ్వరి, వీవోఏ అరుణ, మహేందర్, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.



రుణాలను రికవరీ చేస్తున్న ఏపీఎం చంద్రశేఖర్

ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరు ఎత్రాల పంపిణీ



లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భీమ్లానాయక్

తిరుమలగిరి(సాగర్), జూన్ 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎల్లాపురం తండాలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కొర్ర భీమ్లానాయక్ శుక్రవారం మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా భీమ్లానాయక్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పదేళ్లలో పేదలకు ఒక్క ఇంటిని కట్టించిన దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే హామీ మేరకు పేదలకు ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తుందన్నారు. తండాకు 20 ఇళ్లను మంజూరు చేయడంపై ఆయన సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శేఖర్, హౌసింగ్ శాఖ అధికారి గోపి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొర్ర విజయ్, శంకర్‌నాయక్, నాగ, లక్ష్మణ్, శంకర్, సైదా, రాజు, బుజ్జి, సక్రి, హరి పాల్గొన్నారు.

విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసిన కేసీఆర్



సమావేశంలో మాట్లాడుతున్న నీరుకంటి నారాయణ

మిర్యాలగూడ టౌన్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసిందని కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నీరుకంటి నారాయణ ఆరోపించారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అండ్ కో వారి స్వలాభం కోసం ప్రైవేట్ యూనివర్సిటీలను ప్రోత్సహించారని విమర్శించారు. అధికారం చేపట్టిన వెంటనే ఫీజుల నియంత్రణ కమిటీని రద్దు చేసి విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థికభారం మోపిన ఘనత గులాబీ పార్టీదేనన్నారు. మాజీ సీఎం దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విద్యావ్యవస్థను బలోపేతం చేసే చర్యలు చేపట్టగా, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి సమూల మార్పులకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. అనతికాలంలోనే పలు శాఖల్లో వందలాది పోస్టులను భర్తీ చేసిన రేవంత్ సర్కార్ మెరుగైన విద్యావ్యవస్థ రూపకల్పనకు సమగ్ర విధానం రూపొందించాలని ఆదేశించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో నాయకులు కుప్పాల సుబ్బారావు, పసుపులేటి శివ, వీరన్న, నాగేంద్రబాబు, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

స్పాట్ అడ్మిషన్ల గడువు పొడిగింపు

నాగార్జునసాగర్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్ల గడువు ఈ నెల 30వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ మాధవీలత తెలిపారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 30వ తేదీ వరకు కళాశాలలో స్పాట్ అడ్మిషన్‌లు నిర్వహిస్తామన్నారు. కళాశాలలో బీఏలో 36 సీట్లు, బీకాం(సీఏ)లో 73 సీట్లు, బీజెడ్‌సీలో 38 సీట్లు, బీజెడ్‌జీలో 4 సీట్లు, ఎంపీజీలో 40 సీట్లు, ఎంపీసీలో 38 సీట్లు, ఎంపీసీఎస్‌లో 38 సీట్లు అందుబాటులో ఉన్నట్లు ఆమె వివరించారు. డిగ్రీలో చేరాలనుకునే విద్యార్థులు నేరుగా కళాశాలలో సంప్రదించాలని కోరారు. విద్యార్థులు ఇంటర్‌లో సాధించిన మార్కుల మేరకు ఆయా కోర్సుల్లో సీట్లు కేటాయిస్తామన్నారు. వివరాలకు 9640811664, 9642046006,63817665589 నంబర్లు సంప్రదించాలని కోరారు.

మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సైదయ్యనాయుడు



సైదయ్యనాయుడు

నిడమనూరు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నిడమనూరు మండలం సూరెపల్లి గ్రామానికి చెందిన పసుపులేటి సైదయ్యనాయుడు నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆయన నియామకాన్ని ధ్రువీకరిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సైదయ్యనాయుడు మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. నియామకానికి సహకరించిన సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.